www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 187 గురువారం, ఏప్రిల్ 02, 2026, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## ఈ వేసవిలో మండుటెండలు
# ఖాయం

**మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు**

**భారత వాతావరణశాఖ హెచ్చరిక**

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్టాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు

మిగతా2లో...

# నేటి నుంచి భూభారతి అమలు

**● ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం ● అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను మిగతా2లో...

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు**




## కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ



**గువాహటి,01 :** అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. మిగతా2లో...

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు




## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర


**- 3వేల మందితో పోలీస్ బందోబస్తు**




## కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

**- ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం**

**- వేలాది మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరే అవకాశం**




## రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు




**- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** గ్రామీణాభివఅద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభి ంచింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ మిగతా2లో...

## రేషన్ కార్డుల తొలగింపు
# దుర్మార్గపు చర్య

**5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర**

**ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్లు ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం

మిగతా2లో...

## అడుగంటుతున్న
# జూరాల ప్రాజెక్ట్

**ఆందోళనలో ఆయకట్టు రైతాంగం**

**కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్**



**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 1 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణా ధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోం ది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూ రు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది. మిగతా 2లో...

## జీఎస్టీ వసూళ్లలో 8.8శాతం వృద్ధి

**- మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు**



# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోద వడం ఇది 32వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది.

కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందిం చింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవు తున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగు తుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధా నాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే పక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

**సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు**

**కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం**

**ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ



అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷-గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా స్జబెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# రెండు పంచాయితీలకు వికాస్ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ 'గుడ్ గవర్నెన్స్' విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## కొండగట్టు ఆలయంలో అపశృతి

**- చలువ పందిళ్లు కూలి 15మందికి గాయాలు**

**జగిత్యాల,ఏప్రిల్ 1 :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్‌కి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహుల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు.

బీజేపీ ఎన్నికల మేనిపె,స్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ:ఏప్రిల్ 1 :** ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు నోటీసులు పంపింది. ఎక్సైజ్ పాలసీ కేసులో సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ హాజరుకాలేదంటూ ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో ఆయనను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది.విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది.ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృ త్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చి నప్పటికీ ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు హాజరుకాలేదని ఈడీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించి ట్రయల్ కోర్టు తప్పిందం చేసిందన్నారు. ఈడీ వాదనలు విన్న ధర్మాసనం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈనెల 29వ తేదీకి కేసును వాయిదా వేసింది.దీనికిముందు, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌పై విచారణకు తగిన ఆధారాలు లేవంటూ ఫిబ్రవరి 27న విచారణ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీ వాల్ తో పాటు సిసోడియా, మరో 21 మందిని లిక్కర్ పాలసీ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా ప్రస్తుతం హైకోర్టు విచారణలో ఉంది.

## జిఎస్టీ వసూళ్లలో 8.8 శాతం వృద్ధి

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

## నేటి నుంచి భూభారతి అమలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్షవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర



**హైదరాబాద్,ఏప్రిల్ 1 :** నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర మార్గాన్ని వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్లపై చెత్తాచెదారం, మట్టికుప్పలు, రాళ్లు లేకుండా, రోడ్డుపైకి వచ్చే చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా యాత్ర జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పుచ్చకాయ విత్తనాలను తిన్నా, మింగినా ప్రమాదకరమా..? వైద్యులు ఏం చెబుతున్నారు..?



ఎండలు మండే మధ్యాహ్నంలో చల్లని పుచ్చకాయ ముక్కను ఆస్వాదిస్తున్నప్పుడు అనుకోకుండా ఒక నల్ల గింజ మింగేయడం చాలా మందికి సాధారణమే. పుచ్చకాయ గింజలను పూర్తిగా వేరుచేయడం కష్టమే కావడంతో ఇది తరచూ జరుగుతుంది. అయితే గింజలు మింగితే ప్రమాదమని ఉన్న అపోహకు ఇప్పుడు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. నిజానికి మన జీర్ణవ్యవస్థ గింజలు మొలకెత్తే స్థలం కాదు. పైగా మనం విసిరేస్తున్న ఈ గింజలు అసలు పోషకాహార నిధులు అని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ గింజలు పూర్తిగా సురక్షితమే. వాటిని అలాగే మింగితే అవి ఫైబర్‌లా పని చేసి జీర్ణవ్యవస్థలో పెద్దగా మార్పులేకుండా బయటకు వెళ్లిపోతాయి. కానీ వీటిని సరైన విధంగా తీసుకుంటే అసలు పోషక విలువలు అందుతాయి. భారతీయ వంటకాలలో ఇతర గింజలను మిఠాయిల్లో, కర్రీల్లో వాడే సంప్రదాయం ఉన్నప్పటికీ పుచ్చకాయ గింజలు మాత్రం ఎక్కువగా వృథా అవుతున్నాయి. అయితే పోషకాహార నిపుణులు మొక్కల ఆధారిత ప్రోటీన్, ఖనిజాలను పెంచుకోవడంలో ఇవి ఉపయోగకరమని సూచిస్తున్నారు.అనేక పోషకాలకు నెలవు..చిన్నవిగా కనిపించినా పుచ్చకాయ గింజల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ప్రోటీన్ పరంగా ఇవి మంచి మూలం అని చెప్పవచ్చు. సుమారు 30 శాతం వరకు ప్రోటీన్ ఉండి, అర్జినిన్ అనే అమినో ఆమ్లం గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వీటిలో ఉన్న మంచి కొవ్వులు (మోనో, పాలీ అన్‌సాచురేటెడ్ ఫ్యాట్స్) చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా రక్తహీనత సమస్య ఉన్నవారికి ఇవి సహజ పరిష్కారంగా ఉపయోగపడతాయి. పుచ్చకాయ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వేసవిలో శరీరానికి హైడ్రేషన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ గింజల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని రక్షించి మెరుపును పెంచుతాయి. గుండె ఆరోగ్యానికి ఇవి మద్దతు ఇస్తాయి. వేడి కాలంలో గుండెపై పడే ఒత్తిడిని తగ్గించడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. వీటిలో ఉండే బి విటమిన్లు మెటబాలిజాన్ని మెరుగుపరచి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో సహాయపడతాయి. మధ్యాహ్నం అలసటను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.ఎలా తినాలి..? పుచ్చకాయ గింజలు మేలు చేసేవే అయినప్పటికీ వీటిని నేరుగా మింగకూడదు. వీటిని అలాగే మింగడం హానికరం కాకపోయినా పూర్తి ప్రయోజనం అందదు. గింజల పై పొర గట్టిగా ఉండటం వల్ల వాటిని ప్రాసెస్ చేయడం మంచిది. మొలకెత్తించడం (స్ప్రౌటింగ్) ఉత్తమ పద్ధతి. రాత్రంతా నానబెట్టి, రెండు రోజులు మొలకలు వచ్చాక ఎండబెట్టి లేదా వేయించుకుని తినవచ్చు. సులభంగా తినాలంటే గింజలను శుభ్రం చేసి, కొద్దిగా నెయ్యి లేదా నూనెలో వేసి ఉప్పు, కారం, ఆమ్ చూర్ వేసి వేయించుకోవచ్చు. ఇవి సన్‌ఫ్లవర్ గింజల మాదిరిగా రుచిగా ఉంటాయి. పోహా, ఉప్మా, సలాడ్స్ లేదా స్మూతీలలో కూడా వీటిని కలుపుకోవచ్చు. అయితే మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువగా తీసుకుంటే ఫైబర్ కారణంగా పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు వేయించిన లేదా మొలకెత్తించిన గింజలనే తీసుకోవాలి. ఇవి అధిక కాలరీలతో కూడినవిగా ఉండటంతో రోజుకు చిన్న మోతాదులో (25-30 గ్రాములు) తీసుకుంటే సరిపోతుంది. ఈ వేసవిలో పుచ్చకాయ గింజలను వృథా చేయకుండా ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి సహజంగా శక్తి, పోషణ లభిస్తుంది. చిన్న గింజలలో దాగి ఉన్న పెద్ద ప్రయోజనాలను గుర్తించి వాటిని ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## రాత్రి పూట కొందరికి చిన్న శబ్దాలు కూడా పెద్దగా ఎందుకు వినిపిస్తాయి..?



చెవిలో ఉండే మైనం (ఇయర్‌వాక్స్) సహజంగా ఉత్పత్తి అవుతుంది. ఇది చెవి కెనాల్‌ను శుభ్రంగా ఉంచే, బ్యాక్టీరియాల నుంచి రక్షించే పదార్థం. ఇది చెవిని తడిగా ఉంచి రక్షణ కల్పిస్తుంది. సాధారణంగా డ్రై వాక్స్, వెట్ వాక్స్ అని రెండు రకాలుగా ఉంటుంది. అయితే ఇది అధికంగా పేరుకుపోతే ENT వైద్యుల సహాయం అవసరం అవుతుంది. ఎక్కువగా గులిమి పేరుకుపోతే వినికిడి తగ్గడం, చెవిలో బ్లాక్ అయిన భావన, నొప్పి, మోగుతున్న శబ్దం (రింగింగ్), తల తిరగడం వంటి సమస్యలు కలుగుతాయి. పగటి సమయంలో ట్రాఫిక్, మాట్లాడే శబ్దాలు, సంగీతం వంటి బాహ్య శబ్దాలు మనకు వినిపించే అసహజ శబ్దాలను (టిన్నిటస్) కప్పిపుచ్చుతాయి. కానీ రాత్రి సమయంలో నిశ్శబ్దం పెరిగే కొద్దీ ఈ శబ్దాలు మరింత స్పష్టంగా వినిపిస్తాయి. దీనిని ఆడిటరీ గెయిన్ అని అంటారు. అంటే మెదడు వినికిడి లోపాన్ని భర్తీ చేయడానికి తన సున్నితత్వాన్ని పెంచుతుందన్నమాట. దీనివల్ల చెవిలో వినిపించే శబ్దం మరింత తీవ్రంగా అనిపిస్తుంది.మెదడు కార్యకలాపాలతో సంబంధం..రాత్రి సమయంలో నిశ్శబ్ద వాతావరణంలో టిన్నిటస్ తీవ్రత పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్రం దెబ్బతింటుంది. ముఖ్యంగా లోతైన నాన్-రెమ్ నిద్ర దశలు తగ్గిపోతాయి. ఫలితంగా ఉదయం అలసట, రక్తపోటు, ఆందోళన పెరగడం వంటి సమస్యలు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఇది ఇన్సోమ్నియా (నిద్రలేమి)కి కూడా దారితీస్తుంది. టిన్నిటస్ కేవలం చెవికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, ఇది మెదడు కార్యకలాపాలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఆడిటరీ, లింబిక్ వ్యవస్థల్లో అసాధారణ కార్యకలాపాలు మెదడును పూర్తిగా విశ్రాంతి పొందనీయవు. రాత్రి ప్రారంభంలో కొంత తగ్గినా, తర్వాతి గంటల్లో ముఖ్యంగా తేలికపాటి నిద్రలో మళ్లీ శబ్దం పెరుగుతుంది. రోజుకు సుమారు 8.5 గంటల నిద్ర అందేలా చూడడం టిన్నిటస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. తక్కువ లేదా ఎక్కువ నిద్ర ఈ సమస్యను మరింత పెంచుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే మత్తుగా ఉండడం, దృష్టి లోపించడం, నిద్రలేమి లక్షణాలు అనుభవించడం సాధారణంగా కనిపిస్తుంది.సౌండ్ థెరపీ ఉపయోగకరం..ఇక టిన్నిటస్ సమస్యను తగ్గించేందుకు సౌండ్ థెరపీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వైట్ నాయిస్ మెషీన్లు, ఫ్యాన్ శబ్దం లేదా వర్షం, సముద్ర అలల వంటి శబ్దాలు వినడం వల్ల చెవిలోని రింగింగ్ తగ్గుతుంది. ఇవి పగటి సమయంలో ఉన్న శబ్ద వాతావరణాన్ని అనుకరిస్తాయి. నిద్రకు ముందు సరైన అలవాట్లు కూడా కీలకం. నిద్రకు రెండు గంటల ముందు స్క్రీన్‌లకు దూరంగా ఉండాలి. బ్లూ లైట్ నిద్రను భంగం చేస్తుంది. మృదువైన లైటింగ్, హెర్బల్ టీ (కెఫీన్ లేకుండా), 4-7-8 శ్వాస వ్యాయామం (4 సెకన్లు లోపలికి శ్వాస, 7 సెకన్లు ఆపడం, 8 సెకన్లు బయటకు వదలడం) వంటి పద్ధతులు నాడీవ్యవస్థను ప్రశాంతం చేస్తాయి. తలను సుమారు 30 డిగ్రీల ఎత్తులో ఉంచి పడుకోవడం కూడా ఉపశమనం ఇస్తుంది. అలాగే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (జబీ) ద్వారా టిన్నిటస్‌పై స్పందనను మార్చుకోవచ్చు. గైడెడ్ సెషన్లు లేదా యాప్స్ ద్వారా ఈ శబ్దాన్ని నియంత్రించుకోవడం సాధ్యమవుతుంది.జీవనశైలి మార్పులు అవసరం..వీటితో పాటు జీవనశైలిలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. ఉప్పు, మద్యం వినియోగాన్ని తగ్గించడం మంచిది, ఎందుకంటే ఇవి టిన్నిటస్ తీవ్రతను పెంచుతాయి. భారీ వ్యాయామాన్ని పగటి సమయంలో చేయడం ఉత్తమం. శబ్దం అధికంగా ఉండే ప్రదేశాల్లో చెవులను రక్షించేందుకు ఇయర్‌ప్లగ్స్ ఉపయోగించాలి. వినికిడి లోపం అనుమానం ఉంటే ఆడియోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి. హియరింగ్ ఎయిడ్స్ వాడడం ద్వారా టిన్నిటస్ శబ్దం సుమారు 50 శాతం వరకు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. చికిత్స లేకుండా టిన్నిటస్ కారణంగా వచ్చే నిద్రలేమి దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. స్ట్రోక్ ప్రమాదం, మానసిక సమస్యలు, దీర్ఘకాల అలసట, డిమెన్షియా వంటి సమస్యలతో కూడా సంబంధం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే సరైన చికిత్స, జీవనశైలి మార్పులు, నిపుణుల మార్గదర్శకత్వంతో ఈ సమస్యను నియంత్రించుకోవచ్చు. ప్రశాంతమైన శబ్దాలతో నిద్ర వాతావరణాన్ని సృష్టించడం ద్వారా మెరుగైన నిద్రను తిరిగి పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# కార్మికుల “బ్లాక్ డే” -- నాలుగు లేబర్ కోడ్లపై సిఐటియు ఆగ్రహం

**-- కార్మికుల చీకటి రోజు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ ....**

**బాలానగర్ ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్):**కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను “కార్మికుల చీకటి రోజు”గా అభివర్ణిస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ ఘాటుగా స్పందించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలనగర్ పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు సిఐటియు బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజశేఖర్ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్లు




కార్మికులను చీకట్లోకి నెట్టే విధంగా ఉన్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్లుగా కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తున్నా 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నమని యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించబడ్డాయని ఆరోపించారు“ఈ చట్టాలు బడా కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా రూపొందించబడ్డాయి. కార్మికుల రక్తాన్ని మరింత దోచుకునే ప్రయత్నమే ఇది” అని ఆయన మండిపడ్డారు. ళపోరాటం కొనసాగుతుంది. ఈ “నల్ల చట్టాలు” రద్దు అయ్యే వరకు ఉద్యమాలు ఆగవని స్పష్టం చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా తిరగబడే సమయం ఆసన్నమైందని, కేంద్ర ప్రభుత్వానికి ఓటు శక్తితో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యాదవ రెడ్డి, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో నాలుగు లేబర్ కోడ్లపై కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా పోరాట పంథాను ఎంచుకుని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమం మరింత ఉధృతం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి

# బాలానగర్ రాజుకాలని వైకుంఠ రామాలయంలో ఘనంగా పదారు పండుగ వేడుకలు

**-- సీతారామవారికి చీర సారలతో, ఒడి బియ్యం వేడుక**

**బాలానగర్ ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజుకాలనీలోని శ్రీ వైకుంఠ రామాలయం ఆవరణ భక్తి పారవశ్యంతో కళకళలాడింది. ఈ సందర్భంగా బుధవారం శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి పవిత్రమైన పదారు (16) పండుగ సందర్భంగా ఆలయంలో విశేష కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు అందరూ సీతమ్మ వారి తరపున వైకుంఠ రామునికి చీర-సారేలను ఎంతో భక్తితో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ వీధులన్నీ మంగళ వాద్యాలతో భక్తుల



నినాదాలతో మార్మోగిపోయాయి. ఈ నేపథ్యంలో స్వామి వారి దివ్య కల్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు కల్యాణ ఒడిబియ్యం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ పవిత్ర ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు ఆనంద పరవశులై స్వామివారి కృపకు పాత్రులయ్యామని భావించారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతను, భక్తిని ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగాయి. భక్తుల భాగస్వామ్యంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులైన చైర్మన్ గన్ను తిరుపతి గుప్త, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ సభ్యులు పుప్పాల రవి కృష్ణ, సంద శ్రీనివాస్ ముదిరాజ్ లక్ష్మణ్ మేరు, పామర్తి బసవపూర్ణ చందర్రావు పంపరి సుధాకర్ ఆలయ కార్యక్రమాలు, ఉత్సవాలు మరియు సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కమిటీ కృషి చేస్తోంది. భక్తుల భాగస్వామ్యంతో ఆలయ అభివృద్ధి మరింత ముందుకు తీసుకెళ్లాలని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బాలానగర్ లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడిన హైడ్రా

**బాలానగర్ ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్):**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అక్షయ్ ఎంక్లేవ్ పార్కు స్థలంపై వివాదం -- సర్వే నంబర్లపై సందేహాలు స్థానికంగా ఉన్న ఒక పార్కు స్థలంపై వివాదం తలెత్తింది. గత ఒక సంవత్సరం నుంచి ఈ స్థలంకు సంబంధించి అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే నంబర్లు 116, 118 పరిధిలో ఉన్న ఈ భూమి గురించి స్పష్టత లేకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే 1978లో అప్పటి ప్రభుత్వం ఏడు ఎకరాల 12 గంటల స్థలాన్ని కేటాయించింది. 1983లో తిరిగి అక్షయ్ ఎంక్లేవ్ పార్కుకు సంబంధించి 970 గజాలు కేటాయించడం జరిగింది. అప్పట్లో స్థానికంగా నివసించే అబ్దుల్ రహమాన్ అలియాస్ గోపి అనే వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి తనకు సంబంధించిన స్థలమని అక్కడ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సమాచారం సేకరించి స్థలానికి సంబంధించిన లేఔట్ ను పరిశీలించి అక్షయ్ ఎంక్లేవ్ పార్క్ సంబంధించిన స్థలమని అక్కడ బోర్డు పెట్టి




ప్రభుత్వ స్థలంగా నిర్ధారించారు ప్రస్తుతం ఈ స్థలాన్ని హైడ్రా అనే పేరుతో పేర్కొంటూ, కొన్ని నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదని సమాచారం. అయితే, మార్చి 2వ తేదీకి సంబంధించిన కొన్ని పత్రాలు బయటకు రావడంతో వివాదం మరింత




ముదిరింది.ఈ ప్రాంతంలో సుమారు 1250 గజాల స్థలం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై సరైన రికార్డులు లేకపోవడం, అధికారులు స్పందించకపోవడం స్థానికుల్లో అసంతృప్తి పెంచుతోంది. స్థానికులు తక్షణమే అధికారుల జోక్యం చేసి, భూమిఅసలుహక్కుదారులుఎవరో నిర్ధారించాలని కోరుతున్నారు.

# ఫతేనగర్ లో ఘనంగా ఉత్తర జన్మ నక్షత్రం కార్యక్రమాలు

**-- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్ ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర వేడుకలు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తర జన్మ నక్షత్రం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం దేవస్థానంలో ఉన్న అయ్యప్ప స్వామి వారికి ఫతేనగర్ గురు స్వాములతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక



వాతావరణంతో మార్మోగింది. అలాగే కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, కరుణాకర్, గట్ల శేఖర్, సురేందర్ నాయుడు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భారీ సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని భక్తి, శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.“స్వామియే శరణం అయ్యప్ప” నినాదాలతో ఫతేనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**-- కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**బాలానగర్ ఏప్రిల్ 02 ( పీపుల్స్ న్యూస్):**కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి మరో అడుగు పడింది. మొత్తం రూ.2,30,000/- ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు అందజేశారు. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీ హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. లబ్ధిదారులైన మూసాపేట్‌కు చెందిన జి. సరస్వతమ్మకు -- రూ.60,000 ఫతేనగర్‌కు చెందిన చోటి అప్ప మొహమ్మద్ కు -- రూ.60,000/-బాలానగర్ డివిజన్‌కు




చెందిన జానోలు అనసూయకు -- రూ.50,000, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన కుమార్ రెప్పన తరుణ్ కు -- రూ.60,000/-ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకున్న వీరికి మొత్తం రూ.2.30 లక్షలు మంజూరు కావడం విశేషం. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే ఈ ప్రక్రియను ముందుండి నడిపించిన బండి రమేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మోయిజ్, సలీం, మస్తాన్ రెడ్డి, కనకయ్య, మధు, అయాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అవసరమైన వారికి తక్షణ సహాయం అందించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు.

## ఐసీఏఆర్-ఐఏఆర్ఐ డైరెక్టర్ శ్రీనివాసరావుకు ఎం.ఎస్. స్వామినాథన్ పురస్కారం



**హైదరాబాద్ :** ఐసీఏఆర్ -- భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావును ప్రతిష్టాత్మక 'ప్రొఫెసర్ ఎం.ఎస్. స్వామినాథన్' జాతీయ అవార్డు (2024--25)కు ఎంపిక చేసినట్లు రిటైర్డ్ ఐసీఏఆర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రకటించింది. భారత ఆహార భద్రత కోసం విశేష కృషి చేసిన శాస్త్రవేత్తలకు గుర్తింపుగా నుజివీడు సీడ్స్ లిమిటెడ్ సహకారంతో 2004-05లో ఈ అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును డా.ఎం.ఎస్.స్వామినాథన్ జన్మ శతాబ్ది సంవత్సరంలో ప్రకటించడం విశేషం.ప్రముఖుల వరుసలో డా.శ్రీనివాసరావు : వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎనిమిది మంది ప్రముఖ శాస్త్రవేత్తలు ఇప్పటివరకు ఈ గౌరవాన్ని పొందారు. ఆ జాబితాలో ఇప్పుడు డా. శ్రీనివాసరావు చేరారు. గతంలో ఈ అవార్డు పొందిన వారిలో డా. గెండా లాల్ జైన్ (పౌల్ట్రీ), డా. ఎస్. నాగరాజన్ (ప్లాంట్ పాథాలజీ), డా. వి. ప్రవీణ్ రావు (మైక్రో ఇరిగేషన్), డా. పి.వి. సత్యనారాయణ (వరి వంగడాలు) వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.ఐసీఏఆర్-ఐఏఆర్ఐ డైరెక్టర్ డా. సి.హెచ్. శ్రీనివాసరావుఐసీఏఆర్-ఐఏఆర్ఐ డైరెక్టర్ డా. సి.హెచ్. శ్రీనివాసరావు ఎంపిక కమిటీ : మాజీ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డా. త్రిలోచన్ మోహపాత్ర అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ అత్యంత పారదర్శకంగా ఈ ఎంపికను చేపట్టింది. ఈ కమిటీలో వరల్డ్ ఫుడ్ ప్రైజ్ గ్రహీత డా. విజయ్ గుప్తా, డా. బాల రవి, ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ డా. సౌమ్య స్వామినాథన్ సభ్యులుగా వ్యవహరించారు.విశిష్ట సేవలు : వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, సహజ వనరుల యాజమాన్యంలో డా. శ్రీనివాస రావు పరిశోధనలు చేశారు.పర్యావరణ ప్రభావం : 40 లక్షల హెక్టార్లలో వనరుల పరిరక్షణ సాంకేతికతను అమలు చేయడం ద్వారా ఏటా రూ.380 కోట్ల డీజిల్ ఖర్చును ఆదా చేయడంలో కీలక పాత్ర పోషించారు.వాతావరణ అనుకూలత : 637 జిల్లాలకు వ్యవసాయ ఆకస్మిక ప్రణాళికలు, 151 వాతావరణ తట్టుకునే గ్రామాలను రూపొందించారు.విద్యా రంగం : ఇప్పటివరకు 363 పరిశోధనా పత్రాలను, 57 పుస్తకాలను ప్రచురించారు.అవార్డు ప్రదానోత్సవం : బంగారు పతకం, ప్రశంసా పత్రం రూ.2,00,000 నగదుతో కూడిన ఈ పురస్కారాన్ని ఏప్రిల్ 18న అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు గౌరవ అతిథులుగా పాల్గొంటారు.తేదీ : ఏప్రిల్ 18, 2026సమయం : సాయంత్రం 5:00 గంటల కువేదిక : ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ముఖ్య అతిథి : మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారుసంస్థల గురించి : ఐసీఏఆర్ : 1997లో స్థాపించిన ఈ స్వచ్ఛంద సంస్థ, శాస్త్రీయ విజ్ఞానాన్ని రైతులకు, సామాన్య ప్రజలకు చేరదీయడంలో కృషి చేస్తోంది. నూజివీడు సీడ్స్ : 1973లో ప్రారంభమైన ఈ సంస్థ భారత విత్తన రంగంలో అగ్రగామి. ముఖ్యంగా బీటీ కాటన్ విత్తనాలతో దేశ వ్యవసాయ రంగంలో విప్లవం సృష్టించింది. 50 లక్షల మందికి పైగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూ దేశ ఆహార భద్రతలో

## ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయండి



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. సోమవారం రాత్రి ముసారాంబాగ్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన బీజేపీ భాగ్యనగర్ జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు.ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, కొత్తకాపు అరుణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌర దేవేందర్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బొక్క మధుసూదన్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి రమ్మ?షరెడ్డి, వై.సురేందర్, డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్ పటేల్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అనుముల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం



**హైదరాబాద్:** వేసవి దృష్ట్యా ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం పరిధిలో గల అల్మాస్‌గూడ, గుర్రంగూడ, నాదర్‌గుల్, బడం గ్‌పేట్, జల్‌పల్లి, మామిడిపల్లి, బాలా పూర్, కుర్మల్‌గూడ, వెంకటాపూర్ తదితర గ్రామాల్లోని రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి అధికారులు, డీలర్లు సన్నద్ధవ య్యారు. అవసరమైన బియ్యం నిల్వలు ఉన్నందున డీలర్లు తమ షాపులకు తీసుకెళ్లాలని ఇప్పటికే జిల్లా స్థాయి సివిల్ సప్లయిస్ అధికారులు ఆదేశించారు. ఈ మేరకు డీలర్లు తమ షాపుల పరిమాణాన్ని బట్టి బియ్యం తెచ్చిపెట్టుకున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి నెలాఖరుదాకా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగనున్నది. ప్రభుత్వం డీలర్లకు దశల వారీగా బియ్యం సరఫరా చేయనున్నది.ఒక్కొక్కరికి 18కిలోలుప్ర స్తుతం రేషన్‌కార్డులు ఉన్న లబ్ధిదారుల్లో ఒక్కొక్కరికినెలకు 6కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబానికి నెలకు 24కిలోలు ఇచ్చేవారు. కాగా ఏప్రిల్‌లో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఒక్కో వినియోగదారుడికి 18కిలోలు ఇవ్వనున్నారు. ఆ లెక్కన నలుగురు సభ్యులు ఉన్న కుటుంబానికి ఒకేసారి 72కిలోల బియ్యం పంపిణీ చేయనున్నారు.ఒక్కొక్కరి వేలిముద్ర మూడు సార్లు..ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వనున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఈ-పోస్ మెషీన్‌లో మూడు సార్లు వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. దాంతో ఒక్కో వినియోగదారుడికి బియ్యం ఇవ్వడానికి సమయం కాస్త ఎక్కువ పడుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని లబ్ధిదారులు తమకు సహకరించాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు.బాలాపూర్ మండలంలో 2,324 మెట్రిక్ టన్నులుబాలాపూర్ మండలంలో మొత్తం 35,487 మంది సన్నబియ్యం లబ్ధిదారులు ఉన్నారు. సదరు కార్డుదారులకు మూడు నెలలకు కలిపి మొత్తం 2,324.226 మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఏప్రిల్ నెలాఖరుదాకా బియ్యం పంపిణీ చేస్తాం.

## రాష్ట్రంలో చికెన్ షాప్‌ల బంద్ - నాటుకోళ్లకు ఒక్కసారిగా పెరిగిన డిమాండ్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో చికెన్ చిల్లర దుకాణదారులకు పౌల్ట్రీ కంపెనీలు ఇస్తున్న మార్జిన్ పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర చికెన్ రిటెయిలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు పోరుబాట పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకించి హైదరాబాద్ జంట నగరాల్లో చిల్లర దుకాణాల బంద్ పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ ధర్నా ఛౌక్ వద్ద తెలంగాణ చికెన్ చిల్లర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద తరలివచ్చిన చికెన్ వ్యాపారాల నినాదాలతో ఈ ప్రాంత మార్మోగిపోయింది. చికెన్ విక్రయదారులు బంద్? చేపట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా మాంసం దుకాణాలు మూతపడ్డాయి. మరోవైపు నాటుకోళ్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇందిరా పార్క్ వద్ద చికెన్ వ్యాపారులు మహాధర్న : తెలంగాణ చికెన్ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద చికెన్ వ్యాపారులు మహాధర్న నిర్వహించారు. తమకు కమీషన్ మార్జిన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి చికెన్ వ్యాపారులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని చికెన్ వ్యాపారులకు సంఘీభావం తెలిపారు. ఈ అంశం అసెంబ్లీలో ప్రస్తావించాలని భావించినప్పటికీ అదే రోజు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సస్పెన్షన్?కు గురికావడం వల్ల సభ దృష్టికి తీసుకెళ్లలేకపోయినట్లు తెలిపారు. మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్‌ఎస్ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మార్జిన్ పెంచకుండా పౌల్ట్రీ కంపెనీలు తాత్సారం చేస్తున్న దృష్ట్యా అవసరమైతే చికెన్ అమ్మకం దారుల ప్రత్యక్ష కార్యాచరణకు బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరవుతారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలి : పౌల్ట్రీ కంపెనీలు సానుకూలంగా స్పందించాలని చికెన్ వ్యాపారులు కోరారు. కిలో చికెన్‌పై రూ.40 మార్జిన్ ఇవ్వాలన్నారు. పౌల్ట్రీ కంపెనీలు ముందుకు రాకపోతే దుకాణాలు నిరవధిక బంద్ చేస్తామని హెచ్చరించారు. అప్పటికే స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు."ఇవి మాకు పూల దండలు కాదు... ఉరితాళ్లు" అంటూ తాడు చూపుతూ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. ఏయేటికాయేడు పెరుగుతున్న దుకాణాల అద్దెలు, కూలీల జీతాలు, విద్యుత్తు బిల్లులు, రవాణ, నిల్వ వంటి ఖర్చులు దృష్టిలో పెట్టుకుని పౌల్ట్రీ కంపెనీలు సానుకూలంగా స్పందించాలని తెలంగాణ రాష్ట్ర చికెన్ రిటెయిలర్స్ అసోసియేషన్ ఛైర్మన్ గడ్డమీది రాజు డిమాండ్ చేశారు. తక్షణమే తమ ప్రతినిధి బృందాన్ని చర్చలకు పిలిచి శాంతియుతంగా డిమాండ్లు అంగీకరించాలని కోరారు."1.8 శాతం ఇచ్చే మార్జిన్?ను తగ్గించటం వల్ల మాకు గిట్టుబాటు కావటం లేదు. కోళ్లను తేవటానికి ట్రావెలింగ్ ఖర్చు, షాపు రెంట్లు, వర్కర్ల జీతాలు పోను కనీస లాభం కూడా మిగలటం లేదు. పౌల్ట్రీ కంపెనీలు సానుకూలంగా స్పందించాలి. కిలో చికెన్‌పై రూ.40 మార్జిన్ ఇవ్వాలి. పౌల్ట్రీ కంపెనీలు ముందుకు రాకపోతే దుకాణాలు నిరవధిక బంద్ పాటిస్తాం. పౌల్ట్రీ కంపెనీలు స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం"- చికెన్ షాప్ యజమానిచికెన్‌పై మార్జిన్ ఇవ్వాలి : కిలో చికెన్ పై 40 రూపాయలు మార్జిన్ ఇవ్వాలి లేనిపక్షంలో వినియోగదారుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని విధానపరంగా చికెన్ ధరలు, కమిషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని చికెన్ అమ్మకం దారుల సంఘాలు. చిల్లర వ్యాపారులను లేకుండా చేయాలన్న కుట్ర వీడి పౌల్ట్రీ కంపెనీలు ముందుకు రాకపోతే దుకాణాల నిరవధిక బంద్ కొనసాగిస్తామన్నారు. చికెన్ రిటైయిలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.తమకు కమీషన్ మార్జిన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి చికెన్ వ్యాపారులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్? ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని చికెన్ వ్యాపారులకు సంఘీభావం తెలిపారు. పౌల్ట్రీ కంపెనీలు సానుకూలంగా స్పందించాలని చికెన్ వ్యాపారులు కోరారు. కిలో చికెన్‌పై రూ.40 మార్జిన్ ఇవ్వాలన్నారు. పౌల్ట్రీ కంపెనీలు ముందుకు రాకపోతే దుకాణాలు నిరవధిక బంద్ చేస్తామని హెచ్చరించారు. అప్పటికే స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు.

## తెలంగాణ మహిళలకు తీపి కబురు

## జీరో వడ్డీతో డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



**హైదరాబాద్:** తెలంగాణలోని మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. వచ్చే మూడే ళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. ఈ దిశగా ప్రభు త్వం ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు పెంచేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ లక్ష్య సాధన లో ప్రతి ఏడాదికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు తెలిపారు. వాటిపై ప్రభుత్వం వడ్డీని భరిస్తూ రూ.1329 కోట్లను చెల్లించిందని అన్నారు. తాజా బడ్జెట్‌లో వడ్డీ కోసం రూ.రెం డున్నర వేల కోట్లను ప్రతిపాదించిందని తెలిపారు. ఐదేళ్లలో రూ.10 వేల కోట్లను ప్రభుత్వం వడ్డీ మొత్తాన్ని భరిస్తుందని అన్నారు. సెక్రటేరియట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని చెప్పారు. దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. ఫ్రీ బస్సు రూపంలో ఇప్పటి వరకు రూ.290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం విలువ రూ.10 వేల కోట్లకు చేరుకుందన్నారు. అంతే మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి కష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీని ఆదుకుందని వెల్లడించారు.ఇక మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీకి బకాయిల భారమున్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలు తప్ప సంస్థకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను కొలిక్కి తెస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత ప్రయాణ పథకాన్ని విమర్శించే వారికి, ఆ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలే తిరుగుబాటు ద్వారా సమాధానం చెప్పాలని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సూచించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా.. అది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తున్నాయని ఫైరయ్యారు. ఎవరెన్ని కుట్రలు, విమర్శలు చేసినా.. ప్రజా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పుకొచ్చారు.

## హనుమాన్ జయంతికి పటిష్ట బందోబస్తు



**హైదరాబాద్ సిటీ:** నగరంలో ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశం అనంతరం గౌలిగూడ రామమం దిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## మీకూ రైతు భరోసా డబ్బులు!



**హైదరాబాద్: ఏప్రిల్ 1:** తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఇప్పటివరకు పాత లబ్ధిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది62 వేల మంది కొత్త రైతులకు లబ్ధి:రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. నిధుల జమ ఎప్పుడంటే..?అర్హులుగా తేలిన కొత్త రైతులకు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్య యాసంగి (రబీ) రెండో విడత రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వానాకాలం సీజన్‌లో లబ్ధి పొందిన ప్రతి రైతుకు, ఈ యాసంగిలో కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం అందనుంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సుమారు 69.39 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ. 6,000 చొప్పున మొత్తం రూ. 8,744.13 కోట్లను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే పంపిణీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది.

## కాళేశ్వరం మరమ్మతుకు మోక్షమెప్పుడో! - ప్రశ్నార్థకంగా మారిన బ్యారేజీల పునరుద్ధరణ



**కాళేశ్వరం :** తెలంగాణలో రాష్ట్రంలో కీలకంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతు పనులు మరింత జాప్యం కానున్నాయి. ఇప్పటికీ ప్రాజెక్టుకు సంబంధించిన పరీక్షలు పూర్తి కాలేదు. ముఖ్యమైన పరీక్షలను ఈ ఏడాది వర్షాకాలం సీజన్‌లోగా చేయాలని ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) సూచించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. మేడగడ్డ బ్యారేజీ 7 బ్లాక్‌ను స్టెబిలైజ్ పై ఎలాంటి అడుగూ ముందుకు పడలేదు. ఇక బ్యారేజీల పునదుర్ధరణ పనులు ప్రశ్నార్థకంగా మారనున్నాయి.కాళేశ్వరం మరమ్మతు పనుల్లో జాప్యం : కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు సంబంధించిన పరీక్షలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమైన పరీక్షలను ఈ ఏడాది వానాకాలంలోగా పూర్తి చేయాలని ఎన్డీఎస్ఏ సూచించింది. పూర్తయిన పరీక్షలు, ఇంకా పెండింగ్?లో ఉన్నవి తదితర విషయాలు పరిగణనలోకి తీసుకొంటే ఈ ఏడాది మరమ్మతులు ప్రారంభించే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. బ్యారేజీల పునరుద్ధరణ అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఎన్డీఎస్ఏ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులపై ఓ నిర్ణయానికి వచ్చేందుకు అవసరమైనటువంటి పలు పరీక్షలను చేయించాలని సంబంధింత అధికారులకు సూచించింది. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌ను స్టెబిలైజ్ చేయాలని లేదా పూర్తిగా తొలగిం చాలని సిఫార్సు చేయగా, ఇప్పటివరకు ఈ బ్లాక్‌పై ఎలాంటి పురోగతి లేదు. ఈ బ్యారేజీలో ఇది ముఖ్యమైనది. ఈ పని ఎప్పటికి పూర్తవుతుందో కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. 2023 అక్టోబరు నెలలో మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లోని పిల్లర్లు కుంగాయి. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ సమస్యలు ఏర్పాడ్డాయి. మరమ్మతులు జరిగేంతవరకు నీటిని నిల్వ చేయవద్దని ఎన్డీఎస్?ఏ సూచించింది. నీటిని నిల్వ చేయకుండా పరీక్షలను చేపట్టినప్పటికీ పరీక్షల సంఖ్య, బోర్‌హోల్ డ్రిల్లింగ్‌తో సహా అనేక ఏర్పాట్లు చేయాల్సి ఉండటం వల్ల జాప్యం జరుగుతోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటికీ పూర్తికాని పరీక్షలు : బ్యారేజీలకు ముఖ్యమైనటువంటి జియో టెక్నికల్, జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్స్ కాంక్రీట్ స్ట్రక్చర్‌ను అంచనా వేసేందుకు చేయాల్సినటువంటి పరీక్షలు ఇంకా ప్రారంభం కాలేదు. మేడిగడ్డ బ్యారేజీలో యూపీవీ-రీబండ్ హ్యామర్ పరీక్షలు ఐదు బ్లాక్‌లలో మాత్రమే పూర్తయ్యాయి. మరో 3 బ్లాక్‌లకు ఇంకా జరగాల్సి ఉంది. అన్ని బ్లాక్‌లకు పూర్తయితేనే ఓ నిర్ణయానికి వచ్చేందుకు వీలవుతుందని సంబంధిత ఇంజినీర్లు చెబుతున్నారు. అన్నారం బ్యారేజీలో 22 వెంట్స్‌కు పూర్తి కాగా మరో 32కు ఇంకా పెండింగ్‌లో ఉంది. మేడిగడ్డలో జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్‌కు అవసరమైన బోర్‌హోల్స్ కోసం మూడు డ్రిల్లింగ్ మిషన్లు వచ్చాయని మరో మూడు త్వరలోనే వస్తాయని గత వారం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్డీఎస్ఏ ఛైర్మన్‌కు ఇచ్చిన రిపోర్ట్?లో పేర్కొంది. మేడిగడ్డ కాంక్రీట్ స్ట్రక్చర్ పటిష్ఠతను తెలుసుకునేందుకు 30 బోర్‌హోల్స్ వేయాల్సి ఉంటుంది.

# మార్కాపురం బస్సు ప్రమాదం.. డ్రైవర్, ఓనర్ అరెస్ట్





**మార్కాపురం, ఏప్రిల్ 1:** మార్కాపురం బస్సు ప్రమాదం కేసులో డ్రైవర్ యువరాజు, బస్సు యజమాని హరికృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘోర ప్రమాదంలో 14 మంది ప్రయాణికులు సజీవ దహనమవగా.. మరో 28 మంది గాయపడ్డారు. మార్చి 26న తెల్లవారుజామున మార్కాపురం మండలం రాయవరం సమీపంలో హరికృష్ణ ట్రావెల్స్ బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లో శ్రావణి ట్రావెల్స్ నడుపుతున్న యార్లగడ్డ కోటేశ్వరరావు వద్ద ఊా= 20 ఱ 0487 నంబర్ బస్సును సెకండ్ హ్యాండ్‌గా కొనుగోలు చేసి హరికృష్ణారెడ్డి నడుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో సుమారు 35 నుంచి 41 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు యాంత్రిక లోపాలు కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ యువరాజు, యజమాని హరికృష్ణారెడ్డి పరారీలో ఉండగా.. పోలీసులు వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 28 మంది ప్రయాణికులు మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సీఎం చంద్రబాబు కృషి వల్లే.. లోక్‌సభలో బిల్లు ఆమోదం





**అమరావతి, ఏప్రిల్ 1:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కృషి వల్లే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం పొందిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి సైతం ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ నేపథ్యంతో అమరావతిలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు. అమరావతి అజేయం.అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు.ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు: మంత్రి ఆనంగత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఐదేళ్లపాటు మూడు ముక్కలాట ఆడిందంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాష్ట్ర రాజధానిగా శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తూ.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 14 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి ఆనం వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొలువుదీరిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేల చొప్పున నగదు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.జగన్‌కి బుద్ధి చెప్పాలి?: మంత్రి కొల్లు రవీంద్రవైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దొంగ నాటకాలను గుర్తించి.. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. లోక్‌సభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఏపీ రాజధానిగా అమరావతిని రాష్ట్ర ప్రజలంతా ఆమోదించారనా ్నరు. 33 వేల ఎకరాల భూములను రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. ఆనాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మేము అనుకూలమని ప్రకటించారని గుర్తు చేశారు.చాలా నేరాలు.. ఘోరాలు..ప్రధాని మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొల్లు రవీంద్ర తెలిపారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ చాలా ఘోరాలు, పాపాలు చేశారని వివరించారు. భూములు ఇచ్చిన రైతులు, మహిళలపై లాఠీఛార్జి చేయించారన్నారు. వారిపై అక్రమంగా కేసులు సైతం పెట్టించి జైలుకు పంపించారని చెప్పారు. చివరకు ఆ ప్రాంతంలో పరదాలు కట్టుకుని జగన్ వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాయస్థానం టూ దేవస్థానం అని మహిళలు చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఐదేళ్లలో అడుగు పని కూడా చేయకుండా జగన్.. అమరావతిని చంపేందుకు ఎన్నో కుట్రలు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి మండిపడ్డారు.వైసీపీ నేతల కుట్రలు, వ్యాఖ్యలు దుర్మార్గం..కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అద్భుతమైన అమరావతి ఆవిష్కృతమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉండేలా కట్టుదిట్టమైన చట్టం అవుతుందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని చెప్పారు. వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలు, వారు చేసే వ్యాఖ్యలు దుర్మార్గంగా ఉన్నాయని మంత్రి రవీంద్ర తెలిపారు.

ఇప్పుడెలా ప్రశ్నిస్తారు జగన్.అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని అభ్యంతరాలు ఎందుకు చెప్పలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. మళ్లీ నేడు అమరావతిపై విషం చిమ్మేందుకు వైఎస్ జగన్ యత్నించారని విమర్శించారు. ఐదేళ్ల పాటు గడ్డి పీకాడా?.. ఇప్పుడు ఎలా ప్రశ్నిస్తారంటూ వైఎస్ జగన్‌పై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్రం అందిస్తున్న సహకారంతో సీఎం చంద్రబాబు అమరావతిలో అభివృద్ధి పనులు చేస్తున్నారని వివరించారు. కేసుల భయంతో గత ఐదేళ్లుగా కేంద్రాన్ని నిధులు కూడా అడగలేక పోయారని మంత్రి రవీంద్ర చెప్పారు.

# చేనేత రంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది: డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, ఏప్రిల్ 1:** ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు.పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు.అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అమరావతి బిల్లుకు లోక్ సభ ఆమోదంపై సీఎం స్పందన



**అమరావతి, ఏప్రిల్ 1:**
లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుస్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. చంద్రబాబు ట్వీట్.ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం. అజరామరం అని అన్నారు సీఎం. రాజధ ానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్ సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని ం ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# అమరావతే రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం..



**అమరావతి :** రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మట్నదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి లోకేశ్ ట్వీట్ ఇదే.'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం.అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర–సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం.





**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా మరో అడుగు ముందుకు పడింది. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభ ఆమోదించింది. ఏపీ పునర్విభజన సవరణ చట్టం బిల్లు పేరుతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్.. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం రెండు గంటల పాటు టీడీపీ, బీజేపీ, వైసీపీ, జనసేన సహా వివిధ పార్టీల సభ్యులు బిల్లుపై చర్చించారు. ఆ తర్వాత అమరావతి బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. చర్చ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బిల్లుకు మద్దతిచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా వాకౌట్ చేశారు. గురువారం రోజున ఈ బిల్లును కేంద్రం రాజ్యసభ ముందుకు తీసుకరానుంది.మరోవైపు అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.. అమరావతి ఆంధ్రుల కలల రాజధానిగా అభివర్ణించారు. అమరావతి కోసం భూములను త్యాగం చేసిన రైతులకు అభినందనలు తెలియజేశారు. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేయాలన్న పెమ్మసాని చంద్రశేఖర్.. అమరావతి ఉద్యమంలో పోరాడిన మహిళలకు అభినందనలు తెలిపారు. వికేంద్రీకరణ పేరుతో గత ప్రభుత్వం.. మూడు ప్రాంతాల నడుమ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. అమరావతి రైతులు, మహిళల కన్నీళ్లే ఈ చట్టానికి పునాదిగా మారాయని పెమ్మసాని చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందా? అనే అనుమానానికి ఈ చట్టసవరణతో ముగింపు పలకాలని అన్నారు. అమరావతికి వైసీపీ వ్యతిరేకం కాదు: మిథున్ రెడ్డిమరోవైపు అమరావతికి వైసీపీ వ్యతిరేకం కాదని ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. చర్చ సందర్భంగా మాట్లాడిన మిథున్ రెడ్డి.. అమరావతి పేరుతో ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగుల జీతాలు, ప్రజల సంక్షేమానికి డబ్బులు లేవంటున్న చంద్రబాబు.. అమరావతి అభివృద్ధి కోసం నిధులను ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ఏపీలో జరుగుతున్న అన్యాయాల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అమరావతి డ్రామా అని మిథున్ రెడ్డి విమర్శించారు. అమరావతి రైతులకు న్యాయం ఎలా చేస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.అమరావతిలో అదనపు భూసమీకరణ అవసరం ఏముందని ప్రశ్నించిన మిథున్ రెడ్డి.. ఢిల్లీలో చదరపు గజం నిర్మాణానికి 4 వేల రూపాయలు ఖర్చు చేస్తుంటే.. అమరావతిలో ఏకంగా రూ.12000 ఖర్చు చేస్న?న్నారని ఆరోపించారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదన్న మిథున్ రెడ్డి.. ప్రస్తుత ఫార్మాట్‌లో ఉన్న అమరావతి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిల్లుకు వ్యతిరేకంగా చేస్తున్నట్లు మిథున్ రెడ్డి ప్రకటించారు.

# అమరావతికి వ్యతిరేకం కాదు.. మేం చెప్పే ప్లాన్ దీ అమలు చేయండి'.. రాజధానికి కొత్తపేరు సూచించిన జగన్



**అమరావతి :** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టకరమన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ . శాసన సభలో అమరావతిపై తీర్మానం ఒక డ్రామాగా వ్యాఖ్యానించారు.. రాజ్యాంగంలో ఎక్కడా రాజధాని అనే పదమే లేదని.. అమరావతి పై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా తో మాట్లాడారు.. అమరావతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి విషయంలో తమ ప్లాన్ ఊా ఫలించలేదని.. ప్లాన్ బీ అంటూ కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు వైఎస్ జగన్. మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు కేపిటల్ ఏరియా కింద డిక్లేర్ చేయాలని.. ఆ కేపిటల్ ఏరియాకు 'మావిగన్' పేరు పెట్టాలని సూచించారు. మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు 110 కిలోమీటర్లను 'కేపిటల్ ఏరియా కింద కారిడార్'గా డిక్లేర్ చేయాలన్నారు. దానికి '(మావిగన్–మచిలీపట్నం–విజయవాడ–గుంటూరు) అని పేరు పెడితే.. ఈ ప్రాంతం భవిష్యత్తులో గ్రోత్ ఇంజిన్ అవుతుందన్నారు. ఈ మూడు ప్రాంతాల్లో 40 లక్షల జనాభా ఉన్నారని.. కాస్త ఖర్చు పెడితే బాగా అభివృద్ధి జరుగుతుంది అన్నారు. వైఎస్సార్‌సీపీ అమరావతి ప్రాంతానికే కాదు.. ఏ ప్రాంతానికీ ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు జగన్. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాజధానులను కేంద్రం నిర్ణయించలేదని.. ఆయా రాష్ట్రాలే రాజధానులను నిర్ణయించుకున్నాయని పేర్కొన్నారు. 2014–2019 మధ్య ఐదేళ్లు, 2024 నుంచి 2026 వరకు రెండేళ్లు కలిపి.. మొత్తం ఏడేళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారు.. ఇప్పుడు మున్సిపాల్టీ గానే మిగిలిపోతుందని ఎందుకు అంటున్నార ంటూ ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో చంద్రబాబు అసెంబ్లీలో కొత్త డ్రామా ఆడారన్న జగన్.. అసెంబ్లీని జగన్‌ను, వైఎస్సా ్సర్‌సీపీ దుమ్మెత్తి పోయడానికి వాడుకున్నారన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు అవినీతి బయటపెడతారనే శాసనమండలి సమావేశం నిర్వహించలేదన్నారు మాజీ సీఎం.

# ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. లోక్‌సభలో అమరావతి బిల్లుపై చర్చలో ఎంపీ మాట్లాడుతూ.. ఆనాడు చర్చ లేకుండా ఏపీ విభజన జరిగిందని అన్నారు. వైసీపీ హయాంలో రాజధానిపై తీవ్ర అస్థిరత నెలకొందని.. రాజధానిపై గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. అమరావతి తొలి ప్రజా రాజధానిగా గుర్తింపు తెచ్చుకుందని ఎంపీ తెలిపారు. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టిందని వెల్లడించారు. 29 వేలమంది రైతులు అమరావతి కోసం భూములు ఇచ్చారని.. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు ఎంపీ. వైసీపీ వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడిందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో ఏపీలో అరాచక పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని వైసీపీ నాశనం చేసిందన్నారు. అమరావతి కోసం రాజధాని రైతులు 1600 రోజులకు పైగా ఉద్యమించారని తెలిపారు. రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెట్టిందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరించలేదన్న కాంగ్రెస్ విమర్శలు సరికాదన్నారు. రాజధాని కోసం కేంద్ర ప్రభుత్వం హడ్కో నిధులు విడుదల చేసిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.


# తమిళనాడులో కుల, మత హింసలేవీ లేవు- బీజేపీ రాష్ట్రాల్లోనే సమస్యలు: స్టాలిన్

**తిరుచిరాపల్లి :** బీజేపీపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లాగా తమిళనాడులో కుల ఘర్షణలు, మత అల్లర్లు లాంటివి లేవని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే తమిళనాడులో శాంతి, భద్రత మెరుగ్గా ఉందన్నారు. బుధవారం తిరుచిరాపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ''ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్న మూక దాడులు, మణిపుర్‌లో కొనసాగుతున్న అశాంతి తమిళనాడులో లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించే పరిస్థితులు ఇక్కడ లేవు. బీజేపీ సృష్టించాలనుకున్న కుట్రలను కూడా మేం అడ్డుకున్నాం. మా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో శాంతియుత వాతావరణం ఏర్పడింది. అందువల్ల పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నాయి. దీనికి మద్దతగా మేం ఎన్నికల ప్రణాళిక, మేనిఫెస్టో విడుదల చేశాం. ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తాం. మేం చెప్పింది చేస్తాం, చేసినదే చెబుతాం. నేను కరుణానిధి కుమారుడిని' అని స్టాలిన్ తెలిపారు.అన్నాడీఎంకే, బీజేపీపై విమర్శలుగతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న అన్నాడీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబాటుకు వెళ్లిందని విమర్శించారు. ఎడిప్పాడి కే పళనిస్వామి ప్రభుత్వం తన బంధువులకు కాంట్రాక్టులు ఇవ్వడానికే పనిచేసిందని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు సరైన నిధులు ఇవ్వలేదని అన్నారు. తిరుచిరాపల్లి జిల్లాలో గత ఐదేళ్లలో రూ.26,000 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలు చేశామని స్టాలిన్ తెలిపారు. మహిళల హక్కుల భృతి పథకం ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు అల్పాహార పథకం, నాన్ ముదల్వన్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో తిరుచిరాపలిలో క్లీన్ స్వీప్ సాధించినట్లు గుర్తుచేస్తూ, ఈసారి కూడా అదే విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు .పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలి : ఉదయనిధి స్టాలిన్అటు తమిళ నాడు ఉప ముఖ్యమంత్రి కూడా ఎన్నికల ప్రచా రంలో భాగంగా ప్రతిపక్షంపై విమర్శలు గుప్పిం చారు. అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కే పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను డీఎంకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఉదయనిధి తెలిపారు. మహిళలకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం ఇప్పటికే అమల్లో ఉందని, తిరిగి అధికారంలోకి వస్తే దాన్ని రూ.2000కు పెంచుతామని చెప్పారు.విద్యార్థులకు పథకాల విస్తరణప్రస్తుతం 1 నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పథకాన్ని 8వ తరగతి వరకు విస్తరిస్తామని తెలిపారు. అదనంగా, గృహోపకరణాల కొనుగోలుకు రూ.8000 విలువైన కూపన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. విపక్ష విమర్శలకు సమాధానంగా, గతంలో పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇచ్చామని, ఇప్పుడు 10 లక్షల కాలేజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించామని పేర్కొన్నారతమిళనాడు రాజకీయాలుకాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే దశలో జరగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. ఈ ఎన్నికల్లో డీఎంకే మొత్తం 234 స్థానాల్లో 164 స్థానాలకు గానూ పోటీ చేయనుంది. మిగిలిన 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. అయితే, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి ప్రచారం జోరుగా సాగుతోంది. రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు. అధికార డీఎంకే మరోసారి తమ పార్టీని నిలబెట్టుకోవాలని యోచిస్తోంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకేను ఢీకొట్టేందుకు, అన్నా డీఎంకే, బీజేపీ సారథ్యంలోని విపక్ష కూటమి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవల రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి రిగా బరిలోకి దిగారు.



# ఎక్సైజ్ పాలసీ కేసు కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**ఢిల్లీ :** ఎక్సైజ్ పాలసీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురైంది. ఈ కేసుకు సంబం ధించి ఈడీ సమన్‌లు జారీచేసినా కేజ్రీవాల్ విచారణకు హాజరు కాకపోవడంతో.. ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైకోర్టును ఆశ్రయించింది. ఈడీ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీచేసింది.ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. న్యాయవాది జొహెబ్ హుస్సేన్ ఈడీ తరఫున వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు ముం దుగానే నోటీసులు ఇచ్చినా ఆయన తరఫున ఎవరూ హాజరుకాలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జారీ చేసిన సమన్లు ఆయనకు అందినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు.వాదనలు విన్న ధర్మాసనం.. కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అలాగే ట్రయల్ కోర్టు రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. గతంలో పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద ఈడీ జారీ చేసిన ఐదు సమన్లను కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే ఈ ఫిర్యాదులను విచారించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరాస్ దలాల్.. కేజ్రీవాల్‌పై విచారణ కొనసాగించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఆయనను నిర్దోషిగా ప్రకటించారు. ఈ తీర్పును ఇప్పుడు ఈడీ హైకోర్టులో సవాలు చేసింది.



# దేశంలో ప్రారంభమైన తొలివిడత జనగణన

**ఢిల్లీ :** దేశంలో జనాభా లెక్కల కోసం కేంద్రం చేపట్టిన జనగణన తొలివిడత కార్యక్రమం ప్రారంభమైంది. ఏప్రిల్ 1, బుధవారం నుంచి ఈ కార్యక్రమం మొదలైంది. ఇది 16వ విడత లెక్కింపు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎనిమిదోది. మొదటిసారిగా దేశంలో జనగణన 1872లో ప్రారంభమైంది. ఇంతకుముందు చివరిసారిగా 2011లో జనాభాను లెక్కించారు. నిజానికి షెడ్యూల్ ప్రకారం 2021లో తిరిగి జనాభా లెక్కింపు ప్రారంభం కావాలి. కానీ, ఆ సమయంలో కోవిడ్ కారణంగా ఇది వాయిదా పడింది.దీంతో ఇప్పుడు జనగణన కేంద్రం మొదలుపెట్టింది. ఈసారి భారీ మొత్తంలో, సాంకేతికతను ఉపయోగించి డిజిటల్ విధానంలో కూడా జనగణన చేపట్టనుంది. మొదటి దశలో ఇళ్లను లెక్కిస్తారు. ఆ తర్వాత రెండో దశలో జనాభాను లెక్కిస్తారు. ఈ సారి కులగణన కూడా చేపడతారు. వచ్చే ఆరు నెలలపాటు.. అంటే సెప్టెంబర్ వరకు ఇండ్లు, వాటి స్థితి, గృహోపకరణాలు వంటివి లెక్కిస్తారు. మొదటివిడత జనగణనకు రిఫరెన్స్ డేట్ మార్చి 1, 2027. కానీ, జమ్మూ కాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచు కురిసే, వాతావరణం అనుకూలించని ప్రాంతాలకు మాత్రం రిఫరెన్స్ డేట్ అక్టోబర్ 1, 2026. అలాగే, వేర్వేరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తొలి విడత జనగణన వేర్వేరుషెడ్యూల్స్‌లో ఉంది. రెండో దశ.. అంటే జనాభా లెక్కింపు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతుంది. ఎప్పట్లాగే శీతల ప్రాంతాలైన జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో మాత్రం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచే జనగణన ప్రారంభమవుతుంది.



# 'పౌరసత్వం తనిఖీ ఈసీ పని కాదు'- (సర్)పై ఒవైసీ అభ్యంతరం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(సర్)పై ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పౌరసత్వాన్ని తనిఖీ చేయడం ఎన్నికల సంఘం పరిధిలో లేదని, అది హోం మంత్రిత్వ శాఖ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఒవైసీ తెలిపారు. బంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'సర్ ప్రక్రియకు మేం వ్యతిరేకం. సుప్రీంకోర్టులో మా రిట్ పిటిషన్ ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. పౌరసత్వాన్ని తనిఖీ చేసే అధికారం ఎన్నికల సంఘానికి లేదు. ఇది హోం మంత్రిత్వ శాఖ బాధ్యత. మేం చెప్పేది ఇంతే. బంగాల్‌లో ఓటర్ల జాబితా తుది ప్రకటన ఆలస్యమవుతోంది. వివాదాస్పద జాబితాలో ఉన్న పేర్లను వెంటనే ఖరారు చేయాలి. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఇలాంటి ఆలస్యం తగదు. దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది' అని ఒవైసీ అన్నారు.ముర్షిదాబాద్‌లో ప్రచారంబంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో హుమాయ న్ కబీర్ నేతృత్వంలోని జన ఉన్నయన్ పార్టీతో కలిసి ఎంఐఎం పోటీ చేస్తోంది. ఈ కూటమి ద్వారా రాష్ట్రంలో రాజకీయ ప్రాధాన్యత పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు ఒవైసీ కోల్‌కతాకు చేరుకున్నారు. ముర్షిదాబాద్‌లో ఏర్పాటు చేయ నున్న బహిరంగ సభలో ప్రసంగిం చనున్నారు. ఈ ర్యాలీ ద్వారా స్థానిక సమస్యలు, ఉద్యోగాలు, విద్య, మౌలిక సదుపాయాలుపై దృష్టి సారిం చడంతో పాటు, జాతీయ స్థాయి అంశాలతో వాటిని అనుసంధానించేందుకు పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే ఈ ఎన్నికల ర్యాలీ కేవలం ఒక ప్రచార కార్యక్రమం మాత్రమే కాదని, బంగాల్‌లో తమ స్థానాన్ని పరీక్షించుకోవడానికి ఎంఐఎం చేస్తున్న ఒక ప్రయత్నంలో భాగంగా భావిస్తున్నారు. ఓటింగ్‌పై ప్రభావం చూపే అవకాశంబంగాల్ ఎన్నికల్లో ఎంఐఎం ప్రవేశం ఓటింగ్ సరళిని ప్రభావితం చేయగలదని రాజీకయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొన్ని నియోజకవర్గాల్లో ఈ పార్టీ ప్రభావం ఉంటుం దని అంటున్నారు. ప్రస్తుతం ఎంఐఎంకి విస్తృతమైన సంస్థాగత నెట్?వర్క్? లేనప్పటికీ, ఒవైసీ వంటి ప్రముఖ నాయకుల సభల ద్వారా పార్టీకి గుర్తింపు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.ఈసీపై మమతా ఫైరఎన్నికల సంఘంపై అటు బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్?కు మంగళవారం మూడు పేజీల లేఖను రాశారు. ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని తెలిపారు. బీజేపీపై కూడా మమత ఘాటు విమర్శలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను బంగాల్ ఓటర్ల జాబితాలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బిహార్, రాజస్థాన్, హరియాణా, ఉత్తర?ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.రెండు దశల్లో పోలింగ్బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నకలు రెండు దశల్లో జరుగున్నాయి. మొదటి దశ ఏప్రిల్ 23న, రెండో దశ ఏప్రిల్ 29న జరుగుతుంది. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇక మొదటి దశ నామినేషన్? దాఖలు చేయడానికి గడువు ఐదు రోజులే ఉంది. భారత ఎన్నికల సంఘం ప్రకారం బంగాల్?లో మొత్తం 6,45,61,152 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 6,44,52,609 మంది సాధారణ ఓటర్లు కాగా, 1,08,543 మంది సేవా ఓటర్లు ఉన్నారు. 18-19 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్లు 5,23,229 మంది ఉన్నారు.



# 'ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు'- అమిత్ షాకు లేఖ రాసిన దళపతి విజయ్

**పెరంబూర్ :** తన ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు జరిగాయంటూ టీవీకే అధినేత, దళపతి విజయ్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హోం శాఖ కార్యదర్శికి లేఖలు రాశారు. ఇది ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో సంచనలంగా మారింది. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం పెరంబూర్ నుంచి కొళత్తూర్‌కు వెళ్లే మార్గంలో జరిగిన ఉదంతం గురించి ఆయన లేఖలో వివరించారు. తన కాన్వాయ్? వెళ్లే మార్గంలో పోలీసు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ సరిగ్గా లేకపోవడం, ఫలితంగా తాను ప్రయాణించే కాన్వాయ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడడం వంటి విషయాల గురించి లేఖలో ప్రస్తావించారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తనకు కేటగిరీ భద్రతా కేటాయించిందని విజయ్? గుర్తు చేశారు. అయితే, ప్రోటోకాల్? ప్రకారమే తన ప్రయాణాన్ని కొనసాగించానని ఆయన తెలిపారు. అలాగే, తన ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే ప్రచారంలో పాల్గొన్నానని చెప్పుకొచ్చారు. పెరంబూర్‌లో ప్రచారం అనంతరం, కొళత్తూరు నియోజకవర్గంలోని తదుపరి ప్రచార వేదికకు బయలుదేరానని, ఆ సమయంలో తగినంత భద్రతా ఏర్పాటు లేకపోవడం వల్ల కాన్వాయ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని విజయ్ చెప్పుకొచ్చారు.జోక్యం చేసుకోవాలి తమిళనాడు రాష్ట్ర పోలీసు యంత్రాంగం తన భద్రత విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విజయ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించాల్సి ఉందని, ఈ విషయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ర్యాలీతో సహా, బహిరంగ కార్యక్రమాల్లో తాను పాల్గొన్నప్పుడు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేసే విధంగా తమిళనాడు పోలీసులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, వ్యక్తుల రక్షణ కోసం ఉద్దేశించిన 'ఎల్లో బుక్'? మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో తన ఎన్నికల ప్రచారంలో ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా చర్యలు వెంటనే తీసుకోవాలని విజయ్? కోరారు.



# ఆ సీటు కోసం ఇద్దరు బీజేపీ నేతల మధ్య పోటీ

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే , బీజేపీ కలిసి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నది. అయితే ఓ సీటు కోసం మాత్రం బీజేపీలో కుమ్ములాట సాగుతున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ జోక్యం చేసుకున్నా.. ఇద్దరు నేతలు మాత్రం ఆ సీటు కోసమే పట్టుబడినట్లు సమాచారం. ఆ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కే అన్నామలై, మహిళా మోర్చా చీఫ్ వనతి శ్రీనివాసన్.. ఒకే సీటు కోసం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కోయంబత్తూరు నార్త్ నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. 27 సీట్లను పంచుకునే క్రమంలో జరిగిన మీటింగ్‌లో ఇద్దరు నేతలు కోయంబత్తూరు సీటు కోసం పట్టుపట్టినట్లు తెలుస్తోంది.సీటు షేరింగ్ వల్ల సింగనల్లూరు, కవుందంపాల్యం సీట్లను ఏఐఏడీఎంకేకు కేటాయించారు. అయితే కోయంబత్తూరు నార్త్ సీటును వనతి శ్రీనివాసన్‌కు కేటాయించారు. కానీ అన్నామలై కూడా కోయంబత్తూరు బర్త్‌ను కోరుకుంటున్నారు. దీంతో ఆ ఇద్దరి మధ్య ఇంటర్నల్ వార్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వనతి శ్రీనివాసన్ చాన్నాళ్ల నుంచి ఆ నియోజకవర్గంలో పనిచేస్తున్నారని, ఈ దశలో ఆ స్థానాన్ని మరొకరికి కేటాయించలేమని పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. కానీ ఇదే ప్రాంతం నుంచి పోటీ చేయాలని అన్నామలై కూడా ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు నేతల్లో ఒకర్ని రామనాథపురం నుంచి పోటీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



# ఏడేళ్ల తర్వాత తొలిసారి భారత్‌కు ఇరాన్ ముడిచమురు..!

**ఇరాన్:** పశ్చిమాసియా లో యుద్ధం కారణంగా సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ ముడి చమురు పై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ఇటీవల అమెరికా ప్రకటించింది. దాంతో ఇరాన్ చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవల ఇరాన్ నుంచి ఓ ఆయిల్ ట్యాంకర్ భారత్ వైపు బయల్దేరింది. మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఏప్రిల్ 4న గుజరాత్ లోని వాడినార్ పోర్టుకు ఇది చేరుకోనుందని డేటా ఇంటెలిజెన్స్ సంస్థ క్లెప్లర్ వెల్లడించింది.కాగా, 2019 తర్వాత ఇరాన్ ముడి చమురు భారత్‌కు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇందులో దాదాపు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే ఇరాన్ నుంచి వస్తున్న ఈ చమురును ఏ భారతీయ రిఫైనరీ ఉపయోగించనుందనే విషయంపై ఎలాంటి సమాచారం లేదు. గతంలో భారత్.. ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతం ఉంది.



# ట్రంప్, మోదీ స్నేహంతో భారత్ - అమెరికా బంధం బలోపేతం

**అమెరికా:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిజమైన స్నేహితుడిగా భావిస్తారని ఢిల్లీలోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ తెలిపారు. వారి స్వచ్ఛమైన స్నేహం ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. భారత్ - అమెరికా బంధాన్ని 21వ శతాబ్దపు వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చాలి అనేది తన లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఇరుదేశాలకూ ఉమ్మడి ప్రయోజనాన్ని కలిగించే లక్ష్యాలతో పనిచేసే గొప్ప అవకాశం తనకు లభించిందన్నారు. న్యూఢిల్లీలోని అమెరికా ఎంబసీ ప్రచురించే 'స్పాన్' మేగజైన్‌కు బుధవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో సెర్జియో గోర్ ఈ వ్యాఖ్య లు చేశారు. భారత ప్రజలతో ప్రభావితుడిని అయ్యాను'నా కుటుంబంతో కలిసి తొలిసారిగా 15 ఏళ్ల క్రితం భారత్‌లో పర్యటించాను. ఆ పర్యటన అనుభవాలను నేను అస్సలు మర్చిపోలేకపోయాను. అవి నా మనసులో పదిలంగా నిలిచిపోయాయి. భారతదేశ సంస్కృతి, చరిత్ర, రంగులు, గొప్ప నేపథ్యం గురించి అప్పట్లోనే నేను తెలుసుకున్నాను. భారత ప్రజల ఆప్యాయత, దయాభావంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. ఈ నేపథ్యంలో చాలా ఏళ్ల తర్వాత భిన్నమైన పరిస్థితుల్లో అమెరికా రాయబారి హోదాలో నేను మళ్లీ భారత్‌కు వచ్చాను. ఇప్పటికీ నాతో భారత ప్రజల స్నేహభావం ఏమాత్రం తగ్గలేదని బలంగా చెప్పగలను. వీటి ప్రాతిపదికన ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేయడమే నా లక్ష్యం' అని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ చెప్పారు.ఇటీవలే (మార్చి 31న) నేను అమెరికాకు వెళ్లినప్పుడు వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ ట్రంప్‌తో భేటీ అయ్యాను. భారత్ - అమెరికా బంధం బలోపేతం కావడం అనేది చాలా ముఖ్యమని ట్రంప్ నాతో చెప్పారు. ఈ అంశానికి చాలా ప్రాధాన్యత ఉంటుందని ప్రెసిడెంట్ తెలిపారు. ప్రెసిడెంట్ ట్రంప్ నిత్యం రాజకీయాల్లో బిజీగా ఉంటారు. ఆయన చాలా వేగంగా పావులు కదుపుతుంటారు. ఫలితాలను ఆశిస్తుంటారు. నా నుంచి ట్రంప్ ఆశించే ఫలితం ఏమిటంటే, నేను ప్రతిరోజు ఉదయం భారత్‌లోని ఎంబసీకి వెళ్లాలి. అమెరికా ప్రజలకు ప్రయోజనం కలిగించే, సానుకూల వాతావరణాన్ని సృష్టించే కార్యకలాపాలను నిర్వహించాలి.



# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల !



పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారనే అమెరికా అనుసరిస్తున్న విధానం ప్రపంచ దేశాలకు గుదిబండగా మారాయి. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ కూడా రెచ్చిపోవడం దారుణం. ఇదే క్రమంలో భారత ఆర్థిక వ్యవస్థ దిగజారుతుండటం ఆందోళనకరం. మన ఆర్థిక వ్యవస్థ త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకుంటుందన్న మోడీ లక్ష్యానికి గండిపడినట్లే. ఎందుకంటే మన ఆర్థిక వ్యవస్థ కూడా ప్రపంచ దేశాల మీద ఆధారపడి నడుస్తోంది. దీనికితోడు చమరు దిగుమతులపై ప్రభావం కారణంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారయ్యింది. చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 95కి పడిపోయింది. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చేనాటికి 2013లో డాలర్‌తో రూపాయి విలువ పోలిస్తే 62గా ఉండేది. రూపాయి విలువ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందని అప్పట్లో నిర్మలా సీతారామన్, మోడీ విమర్శించారు. ఇప్పుడు అంతా బాగుందని పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి ప్రకటించడం విడ్డూరం. డాలర్ పడిపోతున్న సమయంలో సైతం రూపాయి విలువ దిగజారడం, ఆసియా లోనే అత్యంత అధ్వాన స్థితికి చేరుకోవడం కేంద్రం వైఫల్యాన్ని చాటిచెప్పేదే. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక సూచీల వృద్ధి మందగించిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తన తాజా నివేదికలో ప్రకటించింది. వాస్తవానికి యుద్ధం ప్రారంభానికి ముందే మన ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థితిలో ఉంది. దేశీయ ముడి చమురు పరిశ్రమ గత 24 నెలల్లో 20 నెలలు కుంచించుకుపోయింది. ప్రస్తుత ఎల్‌పిజి, పెట్రో ఉత్పత్తుల సంక్షోభానికి, తద్వారా ఆర్థిక రంగానికి ముప్పుగా పరిణమించిందనేది నిర్వివాదాంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండంకెల స్థాయిలో క్షీణిస్తున్నాయి. ఎగుమతులు గత కొన్ని నెలలుగా 5 శాతం నుండి 7 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేస్తున్నాయి.సరుకుల ఎగుమతులు 0.8 శాతం పతనమై 36.61 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పశ్చిమాసియా సంక్షోభం, అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు భారత తయారీ రంగానికి, ముఖ్యంగా ఐటి, ఫార్మా ఎగుమతులకు గొడ్డలి పెట్టుగా మారాయి. ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయిందని ఈ గణాంకాలన్నీ చెబుతూనే ఉన్నాయి. కేంద్రం చెబుతున్నట్టు 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశ జిడిపి కనీసం 8 నుండి 9 శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయాలి. వాస్తవంగా 5 శాతానికి మించదనేది నిపుణుల వాదనగా ఉంది. స్టాక్ మార్కెట్‌కు ఈ యేడాది 'బ్లాక్ ఇయర్'గానే మిగిలిపోయింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. విదేశీ పెట్టుబడిదారులు గత ఏడాది కాలంలో రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను అగాథంలోకి నెట్టేసింది. పశ్చిమాసియాలో అమెరికా- ఇజ్రాయిల్ రుద్దిన యుద్ధం మనదేశాన్ని గణనీయంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.2 శాతానికి ఎగిసి 10 నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం ప్రమాద ఘంటికగా చూడాలి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ విద్యావం తులకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేక పోతోంది. ప్రభుత్వ విధానాలు కొన్ని కార్పొరేట్ సంస్థల లాభాలకూ, కుబేరుల సంపద పెరుగుదలకూ ఉపయోగపడుతున్నాయి. అసమానతలు తీవ్రమవుతున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు దారిద్య్రంలోకి నెట్టబడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం, చిన్న పరిశ్రమలు కునారిల్లడం ఇందుకు నిదర్శనం. వాస్తవ సమస్యలను గుర్తించి పరిష్కరించినప్పుడే దేశానికి నిజమైన ఆర్థిక పురోగతి సాధ్యం. ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగు తుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు.



## యుద్ధం ముగింపునకు సిద్ధమే..

### • షరతులు వర్తిస్తాయనన ఇరాన్

**టెహ్రాన్,ఏప్రిల్1:** అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

## రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

### - 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ

**మాస్కో,ఏప్రిల్1:** క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్- 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

## ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

### 30వేల మంది టెక్కీల తొలగింపు

### అందులో 12వేమంది భారీతయులు




**న్యూయార్క్,ఏప్రిల్1:** అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఏఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది. సుమారు 156 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ చేపట్టగా, అందులో భాగంగా ఇప్పటికే 50 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగాల కోతలు విధిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్యల ద్వారా కంపెనీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు నగదు ఆదా అవుతుందని అంచనా. ఇక తొలగించిన ఉద్యోగులకు కంపెనీ కొన్ని పరిహారాలు ప్రకటించింది. అదనంగా మూడు నెలల జీతం,కంపెనీలో పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం,కార్మిక చట్టాల ప్రకారం గ్రాట్యుటీ.అయితే, ఈ ప్రయోజనాలు కంపెనీ నిర్దేశించిన గడువులోపు

## ఒంటిమిట్టలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

### • శివధనుర్భంగాలంకారంలో

### శ్రీ కోదండరాముడు

**ఒంటిమిట్ట,ఏప్రిల్1:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఇకపోతే వార్షిక



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి వాహనసేవ వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారి ని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడసేవ విశిష్టమైనది.డెప్యూటీ ఈఓలు ప్రశాంతి, శివప్రసాద్, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే



వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.

**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్థ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్థం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్నాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్థుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణవిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాథుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.


**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్థిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయట!



సౌందర్య పోషణలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో ఆ ప్రయోజనాలు ఏంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం!

చర్మం తాజాగా : కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్?లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ని ఒక చుక్క వేసి బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మసాజ్? చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని తెలియజేస్తున్నారు. పసుపు, ఆలివ్ నూనెను కలిపి వాడటం వలన మరింత యాంటీ ఇన్?ఫ్లమేటరీ ప్రభావం ఉంటుందని ప్రచురించింది.మొటిమల నుంచి : పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయంటు న్నారు సౌందర్య నిపుణులు. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయని పేర్కొంటున్నారు.

'ఆ విషయాలే' క్షణికావేశానికి కారణాలని తెలుసా? - నియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.ఈ నూనెగా నేరుగా చర్మం లేదా జుట్టుకు రాసుకోకూడదట. కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలంటున్నారు నిపుణులు.అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఎండలోకి వెళ్లే వారు తప్పనిసరిగా సన్?స్క్రీన్ రాసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.

నిపుణుల సలహా మేరకే : ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదట. అలాగే, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడక పోవచ్చని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు- పూర్తి వివరాలు మీ కోసం!





ఫాల్గుణ మాసంలో ప్రతి నరసింహ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఒకటి రెండు రోజుల తేడాతో దాదాపు అన్ని నరసింహ క్షేత్రాల్లో ఇదే మాసంలో బ్రహ్మోత్సవాలు జరగడం విశేషం. ఇప్పటికే ఇటు యాదగిరి గుట్ట, అటు అహోబిలంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తరిగొండ నరసింహ స్వామి క్షేత్రంలో కూడా బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి? ఏ రోజు ఏ ఉత్సవం జరగనుంది తెలుసుకునే ముందు తరిగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ విశేషాలు కూడా ఈ కథనంలో తెలుసుకుందాం. పెరుగు కుండలో దర్శనమిచ్చిన నరసింహుడు

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో శ్రీ తరిగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వెలసి ఉంది. పూర్వం తరిగొండ ప్రాంతాన్ని 'తరికుండ' అని పిలిచేవారు. ద్రవిడ భాషలో 'తైర్' అంటే పెరుగు అని అర్థం. పూర్వం ఈ గ్రామంలోని ఓ స్త్రీ పెరుగు చిలుకుతున్నప్పుడు పెరుగు కుండలో సాలగ్రామ రూపంలో లక్ష్మి నరసింహ స్వామి దర్శనమిచ్చాడంట! అదే సమయంలో ఆ గ్రామంలో నివసించే ఒక భక్తునికి స్వామి కలలో సాక్షాత్కారమిచ్చి తనకు ఆలయం నిర్మించి పెరుగు కుండలో దొరికిన తన సాలగ్రామాన్ని ప్రతిష్ఠించమని చెప్పాడంట! స్వామి ఆదేశం మేరకు నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి స్వయంభువుగా పూజలందుకుంటున్నాడు. 'తరికుండ' కాలక్రమేణా తరిగొండ గా మారింది. సత్యపీఠంతరిగొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో దుర్వాస మహర్షి సత్య పీఠాన్ని ఏర్పాటు చేసాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. నరసింహ స్వామి ఆలయం వెలుపల స్వామికి ఎదురుగా ఉన్న ఈ బలిపీఠం వద్ద ఎంత ఘోరమైన నేరాలు చేసిన వారైనా సరే తమ తప్పును ఒప్పుకొని తీరాల్సిందే! అందుకే తప్పు చేసినవారు ఇక్కడ ప్రమాణాలు చేయడానికి భయపడతారు. కాణిపాకంలో వలే తరిగొండ క్షేత్రం కూడ సత్య ప్రమాణాలకు నెలవుగా మారింది.

బ్రహ్మోత్సవాలుతరిగొండలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం శుద్ధ సప్తమి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 23, సోమవారం నుంచి మార్చి 4, బుధవారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఏ రోజు ఏ ఉత్సవం జరుగనుందో తెలుసుకుందాం.బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్

23 ఫిబ్రవరి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది.

24, ఫిబ్రవరి మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుంది, రాత్రి హంస వాహన సేవ జరుగనుంది.

25, ఫిబ్రవరి బుధవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహన సేవలు జరగనున్నాయి.

26, ఫిబ్రవరి గురువారం ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహన సేవలు జరగనున్నాయి.

27, ఫిబ్రవరి శుక్రవారం ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి పెద్దశేష వాహనసేవలు జరుగనున్నాయి.28, ఫిబ్రవరి శనివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి గరుడ వాహన సేవలు జరుగనున్నాయి.

మార్చి 1, ఆదివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం జరుగుతుంది. తిరిగి సాయంత్రం కల్యాణోత్సవం జరుగుతుంది.మార్చి 2, సోమవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం జరుగుతుంది.మార్చి 3, మంగళవారం ఉదయం రథోత్సవం జరుగుతుంది. ఈ రోజు రాత్రి చంద్ర గ్రహణం కారణంగా ఉత్సవ నిర్వహణ జరగకపోవచ్చు.మార్చి 4, బుధవారం ఉదయం వసంతోత్సవం అనంతరం చక్రస్నానం జరుగుతాయి. అదే రోజు రాత్రి జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.తరిగొండ శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. బ్రహ్మోత్సవ వైభవాన్ని కళ్లారా వీక్షిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాలలో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!



"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమ శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్‌కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు. మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే? మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వరుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపు రాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించు కోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందం టున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుత న్నారు.మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురాణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.

మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటించాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యాలు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమంటున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటున్నారు.మహాశివరాత్రి స్పెషల్ : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలంటే?శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం- ఎక్కడ

# పరిగిలో టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు

**- కుళ్ళిన మాంసం కల్తీ ఐస్ క్రీమ్, ల సీజ్**
**- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చర్యలు తప్పవు**
**- టాస్క్ ఫోర్స్ అధికారి అన్వర్ పాషా**
**- నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు ఎస్పీ స్నేహ మెహ్రా**





పరిగి ఏప్రిల్ 2 : హోటళ్లు, మాంసం దుకాణాలు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.. వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్.కె అన్వర్ పాషా, బుధవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే అన్వర్ పాషా, వారి బృందం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో నిర్వహించిన దాడుల్లో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వ, కుళ్ళిన మాంసం విక్రయం నిబంధనలకు విరుద్ధంగా ఐస్‌క్రీమ్, ల తయారీ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని సిలిండర్లో మాంసం ఐస్ క్రీం లన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.

**- కుళ్ళిన మాంసంతో వ్యాపారం..**

పరిగి విద్యానగర్ కాలనీలో నివాసముండే మహ్మద్ ఖలీల్ (34) అనే వ్యక్తి తన మటన్ షాపు, నకు సంబంధించి సుమారు 35 కిలోల కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించి, దానిని సీజ్, చేసి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. కుళ్ళిన మాంసంతో వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చలాగటం ఆడుతారా.. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కుళ్ళిన మాంసం మాంసం విక్రయిస్తూ సొమ్ము చేసుకోవాలనుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవు ఇన్‌స్పెక్టర్, అన్వర్ పాషా, ఆదేశించారు.

**- కల్తీ ఐస్ క్రీమ్, గుట్టురట్టు**

పరిగి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా, గడువు ముగిసిన ముడి సరుకులు, పారిశ్రామిక రంగులు ఉపయోగించి ఐస్‌క్రీమ్, లు తయారు చేస్తున్న శ్రీ నిత్య ఐస్‌క్రీమ్, యూనిట్, పై పోలీసులు దాడి చేశారు. దీని నిర్వాహకుడు వికారాబాద్, కు చెందిన వర్కాల హన్మంతు (45) నుంచి కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు అన్వర్ పాషా, తెలిపారు.

మరో ఘటనలో సిద్ధార్థ కాలనీకి చెందిన కె. రమేష్ (42) తన నివాసంలోనే తయారీ తేదీ, గడువు తేదీలు లేకుండా మహా ఐస్‌క్రీమ్ పేరుతో ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితులందరినీ తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**- అక్రమ సిలిండర్లు సీజ్**

పరిగి విద్యానగర్ కాలనీకి చెందిన కృష్ణ (35) అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, ను నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 5 నిండుగా ఉన్న సబ్సిడీ సిలిండర్లు, 4 ఖాళీ సిలిండర్లు 3 కమర్షియల్ నిండు సిలిండర్లతో కలిపి మొత్తం 12 సిలిండర్లను స్వాధీనం చేసుకొని అటు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

**- నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవు, ఎస్పీ స్నేహ మెహ్రా**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు, ప్రత్యేక నిఘా ఉంచారు. హోటళ్లు, మాంసం దుకాణాలు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలు తయారు చేయడం, గడువు ముగిసిన లేదా కుళ్ళిన పదార్థాలను విక్రయించడం చాలా తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి అన్నారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం చట్ట విరుద్ధమే కాకుండా, అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇటువంటి నిర్లక్ష్య చర్యలు సమీప ప్రాంత ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతాయి.

## బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణలు సరికాదు
## మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రజిత



పరిగి ఏప్రిల్ 2 : గత 12 సంవత్సరాల నుండి పరిగి పట్టణాన్ని పరిపాలించి అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవినీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పరిగి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మంగళవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అసత్య ఆరోపణలు చేస్తూ పదేపదే కమిషనర్, పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా గత సంవత్సర కాలంలో అవినీతి జరిగిందని బడ్జెట్ సమావేశంలో దురుసు ప్రవర్తన చేయడం వారి యొక్క అహంకారానికి ప్రతికా అని తెలిపారు..ఎమ్మెల్యే సమక్షంలో జరిగినటువంటి ఈ సమావేశంలో ఎమ్మెల్యే గత ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలను బడ్జెట్ సమావేశంలో తెలియజేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆ పాలసీలకు సంబంధించిన జీవో కాపీలు కానీ గత సంవత్సర కాలంలో పరిగి మునిసిపల్ లో వెచ్చించిన నిధులను గాని పొందుపరస్తాడని ఎమ్మెల్యే తెలపడం జరిగింది.. గత 12 సంవత్సరాలు పరిగి పట్టణాన్ని పరిపాలించినటువంటి బిఆర్ఎస్ పార్టీ పరిగి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా కనీసం నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి స్తంభాలకు ఆన్ ఆఫ్ బటన్లు కూడా పెట్టకుండా నిర్లక్ష్య పరిపాలన చేశారని గుర్తు చేశారు..బడ్జెట్ సమావేశంలో అబద్ధాలు అసత్యాలు మాట్లాడడమే లక్ష్యంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రవర్తించారని ఏదైనా అవినీతికి పాల్పడినట్టు ఆధారాలు ఉంటే పై అధికారులకు విన్నవించుకోవాలని తెలియజేశారు.నూతనంగా ఎన్నికైనటువంటి పాలకమండలికి సమయం ఇవ్వకుండా నిందలు మోపడం సరికాదని తెలిపారు.. మొదటి సమావేశంలోనే కావాలని దురుద్దేశంతో రసభాస సృష్టించారని తెలిపారు.. మీడియా ముందు మాట్లాడేటప్పుడు ఏదో రెచ్చిపోయి మాట్లాడుతున్నారు తప్ప నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మెన్ హనుమంతు నాయక్, కౌన్సిలర్లు ఎండి. ఏజాజ్, యూసఫ్, ఆరిఫ్, చంద్రయ్య, బాలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డు... ప్రయాణించేది ఎలా..

**- రోడ్డు నిర్మించాలని బిజెపి నాయకుల పాదయాత్ర**




పరిగి ఏప్రిల్ 2 :
లాల్ పహాడ్, నుండి అంగడి చిట్టింపల్లి, వరకు రోడ్డు నిర్మించాలని బిజెపి నాయకుల పాదయాత్ర, నిధులు మంజూరైనప్పటికీ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారంటూ భాజపా నాయకులు మండిపడుతున్నారు. రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చేందుకు వెళితే తన అనుచరులతో దాడులు చేయిస్తున్నారు. ఓ ఎమ్మెల్యేగా రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలంటూ బిజెపి నాయకులు ప్రశ్నించారు. బుధవారం పూడూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ ఆధ్వర్యంలో పూడూరు మండలం తుర్క ఎన్కేపల్లి గేటు నుండి అంగడి చిట్టెంపల్లి, గేటు వరకు వెంటనే డబల్ రోడ్డు నిర్మించాలని నిరసన వ్యక్తం చేస్తూ.. భారతీయ జనతా పార్టీ నాయకులు ఎండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా జిల్లా సీనియర్ నాయకులు రమేష్, జిల్లా మాజి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,లతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం వరకు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం అంగడి చిట్టెంపల్లి, గేటు దగ్గర నిర్వహించిన మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సుమారు గత పది సంవత్సరల క్రితం నిర్మించిన కంకల్, అంగడి చిట్టెంపల్లి, వెళ్లే బీటీ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వాహనాదారులు రోడ్డుపై ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. లాల్ పహాడ్, నుండి అంగడి చిట్టెంపల్లి, వరకు గత ప్రభుత్వం డబల్ రోడ్డు మంజూరు చేసి నిధులు కేటాయించినప్పటికీ ఇప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వలన రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. లాల్ పహాడ్ నుండి కంకల్, బీర్ ఫ్యాక్టరీ వరకు కంకర వేసి వదిలేయడంతో దుమ్ము దూళితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ తరచు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారు మండిపడ్డారు. రోడ్డు పనులు ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్న కాంట్రాక్టర్ కి బిల్లులు రావడం లేదంటూ రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిపివేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే స్టేజీల పైన పెద్దపెద్ద మాటలు మాట్లాడతారు. కానీ ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు ఎందుకు విడుదల చేయించడంలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రతి పల్లెకు రోడ్డు అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరిగే ప్రధాన రహదారుల నిర్మాణాలను చేపట్టి వాహనాదారుల కష్టాలను తీర్చాలని వారు తెలిపారు. కంకల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామల రైతులు కూరగాయలు పండిస్తుంటారు వీటిని విక్రయించేందుకు ప్రతిరోజు హైదరాబాద్ మార్కెట్ కు వెళుతుంటారు. అయితే కంకల్ నుండి చెను గోముల్ మీదుగా చిట్టెంపల్లి గేటు నుండి వెళ్తే తక్కువ సమయంలో హైదరాబాద్ చేరుకుంటారు. రోడ్డు పూర్తిగా పాడవడంతో ఇటు మన్నెగూడ మీదగా లేదా అటు షాద్ నగర్ మీదగా హైదరాబాద్ మార్కెట్ కు వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోవడం మానుకొని ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామాలకు ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం తొందరగా చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మల్లేష్ పటేల్, వెంకటయ్య ముదిరాజ్, రవీందర్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు,లో ఉచిత మెడికల్ క్యాంపు

**- ఖైదీల ఆరోగ్య పరిరక్షణ ప్రాథమిక కర్తవ్యం**
**- సూపరింటెండెంట్ రాజ్ కుమార్**




పరిగి ఏప్రిల్ 2 : తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పరిగి సబ్ జైలు నందు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఆధ్వర్యంలో వికారాబాద్ శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్, సహకారంతో జైలులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంపులో ముద్దాయిలందరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయండం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఖైదీల ఆరోగ్య పరిరక్షణ ప్రాథమిక కర్తవ్యమని ఇట్టి కార్యక్రమానికి ప్రైవేటు హాస్పిటల్స్ సహకరించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని రాజు కుమార్, అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ పిఆర్ఓ రవీందర్ గౌడ్, వైద్యులు వివేక్, శిశ్య ప్రియ, కేజియా, గాయత్రీ దేవి, జైలు హెడ్ వార్డర్ జి. బి. విశ్వనాథ రావు, వార్డర్స్ శ్రీను, హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# షాద్ నగర్ - పరిగి రోడ్డుపై రాపోల్ రైతుల నిరసన






**- రోడ్డుపై రెండు గంటలపాటు నిలిచిన వాహనాలు**
**- మా భూముల జోలికేస్తే ఊరుకునేది..లేదు**

పరిగి ఏప్రిల్ 2
: తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను ప్రభుత్వం బలవంతంగా సేకరించడాన్ని నిలిపివేయాలి.. ముందస్తు సమాచారం, సామాజిక ప్రభావ అంచనా లేకుండా చేపడుతున్న భూసేకరణను వెంటనే నిలిపి వేయాలని బుధవారం షాద్ నగర్ – పరిగి వెళ్లే రహదారిపై రాపోలు, రైతులు నిరసన చేపట్టారు ఇండస్ట్రియల్ పార్క్, ఏర్పాటుకు మా భూములు ఇచ్చేది లేదంటూ రాపోల్ రైతులు, రహదారిపై బైఠాయించడంతో రెండు గంటల పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి కాంగ్రెస్, ప్రభుత్వనికి, పరిగి ఎమ్మెల్యే, కు వ్యతిరేకంగా నినాదలు చేయడంతో పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ వినిపించుకొని రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం ఎలా ఉంది. అనంతరం ధర్నా విరమించిన రైతులు, మీడియాతో మాట్లాడుతూ.... ఇండస్ట్రియల్ పార్క్ పేరిట మా గ్రామం రాపోల్, కడ్లాపూర్, రెండు గ్రామాల్లో మొత్తం 1200 ఎకరాల వ్యవసాయ భూమిని కాంగ్రెస్ సర్కారు, దౌర్జన్యంగా తీసుకునేం దుకు ప్రయత్నిస్తున్నారు. కానీ మా ప్రాణం పోయినా మా పొలాలను ఇచ్చేది లేదు అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కొరకు ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వంపై భూ వ్యతిరేక పోరాటంలో ప్రాణాలైనా ఇస్తాం కానీ మా భూములు మాత్రం ఇచ్చేది. లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి దౌర్జన్యంగా భూములను గుంజుకుంటే రైతుల కుటుంబాలు రోడ్డున పడతాయి, ఊర్లు వదిలి వలసపోవాల్సిన దుస్థితి దాపురిస్తది. ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం నుంచి స్పష్టమైన అధికారిక ప్రకటన వచ్చేంత వరకు ఆందోళనలు చేస్తాం. మా భూముల వద్దకు ఎవరైనా వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమ యంలో రైతుల సంక్షేమం, భూమి రక్షణ, న్యాయమైన పరిహారం, పార దర్శక విధానాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీలన్నిటిని తుంగలో తొక్కుతూ.. మా లాంటి పేద రైతుల భూ ములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని రైతులు, మండిపడ్డారు. భూ సేకరణలో చట్టబద్ధమైన ప్రక్రియలను పక్కనపెట్టి సోషల్ ఇం పాక్ట్ అసె స్మెంట్, నిర్వహించకపోవడం, గ్రామ సభ అనుమతి తీసుకో కపోవడం సరికాదని రాపోల్ రైతులు, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాపోల్,
గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా ఓ మహిళ దారుణ హత్య



పరిగి ఏప్రిల్ : అనుమానాస్పదంగా ఓ మహిళ దారుణ హత్య, వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన పద్మమ్మ, (62) అనే ఓ మహిళ తన ఇంట్లో అనుమానాస్పదంగా హత్య చేయబడింది. సుమారు గత రెండు రోజులుగా పద్మమ్మ, ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన స్థానికులు, వెంటనే పరిగి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంట్లోకి వెళ్లి చూడగా పద్మమ్మ, హత్యకు గురైనట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడినట్లు ఆనవాళ్లు గుర్తించారు. పద్మమ్మ భర్త, మాజీ ఏఎస్ఐ గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో అప్పటినుండి పద్మమ్మ, ఒకతే ఇంట్లో ఒంటరిగా నివసిస్తుంది ఇదే అదునుగా భావించిన దుండగలు చోరీకి పాల్పడి హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకొని పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు, తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గ్రామ-సభకు రావాలనీ డబ్బా సర్పంచ్ వినూత్న ప్రయత్నం

**- డబ్బా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆహ్వాన లేఖ ఆవిష్కరణ**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 01** :కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి ఇంటింటికీ గ్రామ-సభ ఆహ్వాన లేఖ పేరుతో రాష్ట్రంలోనే మొట్టమొదటగా ఒక అడుగు ముందుకు వేసి వినూత్న పద్ధతిలో గ్రామ సభకు అధిక జన సమూహాన్ని కూడగట్టేందుకు గట్టి ప్రయత్నం చేశారు.

ఎప్రిల్ 02 న,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయతీలో గ్రామ సభలను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా ప్రథినిదులు,వార్డు సభ్యులు,అన్నీ రాజకీయ పార్టీల నేతలు, అన్నీ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, మేధావులు, మీడియా మిత్రులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, స్టాండింగ్ కమిటీ చైర్మన్ లు, వివిధ రకాల గ్రామ స్థాయి సంఘాల గ్రామ సలహా మండలి సభ్యులు,మరీ ముఖ్యంగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు గ్రామ సభ సభ్యులు ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా సకాలంలో హాజరై అందరీ సలహాలు,సూచనలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని సర్పంచ్ సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ఎస్సీ - ఎస్టీలపై అగ్రకుల నాయకుడు చేస్తున్న అన్యాయాలను అరికట్టాలి

**- ఎస్సీ - ఎస్టీ కమిషన్ ను కలిసి వినతి పత్రం అందించిన ఎం జే. ఎఫ్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం సహాయ కార్యదర్శి కాంపాటి సందీప్**




**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి: ఏప్రిల్ 01, :** సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండల కేంద్రంలో ఎస్సీ- ఎస్టీల పై జరుగుతున్న ఆగడాలు ,దౌర్జన్యాలపై కమిషన్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి వివా దాలు జరగకుండా కమిషన్ దృష్టికి తీసుకెళ్ళామని, కుల అహంకారంతో కొంతమంది చేస్తున్న పనులు ప్రశ్నించిన దళిత - గిరిజనులకు బెదిరింపులు చేస్తూ ముప్పు తలపెట్టిన వారిపై, వారి అనుచ రులపై కూడా చర్యలు తీసుకోవాలని ఎస్సీ - ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. కమిషన్ త్వరలో విచారణ జరిపి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# పరుగుల పందెంలో ప్రతిభ చూపిన పైడిరాజు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఏప్రిల్ 1,**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గం, సాలూరు మం డలం,మామిడిపల్లి గ్రామానికి చెందిన పైడిరాజు పరుగుల పోటీలో తన ప్రతిభను చూపిస్తూ ఇప్పటికే ఎన్నో పతకాలు సాధిం చారు. ఎంతోమంది మహిళలకు ఆదర్శ్ర పాయంగా నిలుస్తున్నారు వైజాగ్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా సేవలం దిస్తున్నారు పైగా ఇద్దరు పిల్లల మాతృమూర్తి అయినప్పటికీ పరుగుల రాణి గా నిలుస్తున్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచారు. చిన్నతరం నుంచి పరుగు పై ఉన్న ఇష్టాన్ని ఇప్పటికీ కొనసాగించి గొప్పగా రాణిస్తున్నారు. శాప్ లీగ్ అథ్లెటిక్స్ పోటీలలో 4x100 మీటర్ల రిలే లో ప్రథమ స్థానం,400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం,100 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించారు. గతంలో 2 సార్లు శ్రీలంక, మలేషియా లో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని సత్తా చాటారు. ఈ విజయాల పట్ల సాలూరు నియోజకవర్గం ప్రజలు గీతం మెడికల్ కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుందాం.

# దహెగాం మండలనూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై,సి హెచ్, రమేష్ కు ,సన్మాన కార్యక్రమం

**- బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు**




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 01 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం దహేగాం మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి,హెచ్,రమేష్ ఎస్సై ను మర్యాదపూర్వంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దందేర మల్లేష్, కామెర తిరుపతి, దర్శన వెంకటేష్, దుర్గం ఇ స్త్రారి,మోరి సాయి ప్రకాష్, తోగం కిరణ్, ముడిమడుగుల శ్రీనివాస్, మానేపెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# చిన్న బంజారా గ్రామపంచాయతీ పరిధిలో 8 సీసీ కెమెరాల ఏర్పాటు




**గార్ల:: ఏప్రిల్ 1 :** చిన్న బంజర- గ్రామ పంచాయతీ పరిధిలోగల చిన్న బంజారా, కెలోత్ తండా, కట్టుకుంటా తండాలలో దొంగతనాలు గొడవలు ఎలాంటి అవా ంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజారక్షణ కొరకు ఆలోచించి గ్రామ భద్రతను కోరుకుని సర్పంచ్ బానోత్ మోతిలాల్ , గార్ల ఎస్సై బి.సాయికుమార్ , 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని గ్రామ ప్రజలకు వాటి వల్ల కలిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించి చిన్నపిల్లలు వాహనాలు నడిపి వారు బాధపడి తల్లిదం్ర డులను ఇబ్బందిని కలిగించకూడదన్నారు .. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, మర్రిగూడెం సర్పంచ్ రాంసింగ్, బాబూలాల్, పాషా, పోలీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ పద్మావతి



**మఠంపల్లి మండల:**వివాహ వార్షికోత్సవం సందర్భంగా మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ ఆధ్వర్యంలో, మఠంపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు భాస్కర్ నాయక్ అధ్యక్షత న కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంజు నాయక్ మాట్లాడుతూ.. వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం తో నిండిపోవాలని కోరుకుంటున్నామని,వీరు ఇలాగే సుఖశాంతులతో కలిసి మరెన్నో సంవత్సరాలు జీవించాలి అని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మంచ్య తండ సర్పం చ్ భద్రమ్మ - బాబు నాయక్, చెన్నై పాలెం సర్పంచ్ బుక్య రవీందర్ నాయక్, యాతవాకిల సర్ప ంచ్ కుక్కల నాగరాజు, తుమ్మల తండా సర్పంచ్ సౌదాసు నీల - శీను తదితరులు పాల్గొన్నారు.

# వాస్తు ప్రకారం దేవుడి గది ప్రత్యేకంగా ఉండాలా మరణించినవారి ఫొటోలు ఉండొచ్చా

వాస్తు ప్రకారం ఇల్లు కట్టుకున్నప్పుడు దేవుడికి ప్రత్యేక గది ఉండాలా? లేదంటే చిన్న మందిరం కట్టుకోవాలా? అన్న సందేహం అందరినీ వెంటాడుతుంటుంది. కొంతమంది నిపుణులు కొన్ని కొన్ని రకాలుగా చెబుతుంటారు. దీనిపై ఎటువంటి స్పష్టత లేకుండానే చాలామంది ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేస్తారు. అయితే ఒక్కో వాస్తు నిపుణులు ఒక్కో రకంగా చెబుతుంటారు. ఒక్కొక్కరి అభిప్రాయాలను బట్టి అది మారుతూ వస్తుంటుంది. దానికి సంబంధించిన సమగ్రమైన వివరాలను మనం తెలుసుకుందాం.వాస్తవానికి అందరూ దేవుడి మందిరాన్ని ఈశాన్య దిక్కులో పెట్టుకుంటారు.కానీ ఆ దిక్కులో ఎటువంటి బరువు ఉండకూడదు.అక్కడ ఏమీ లేకుండా ఖాళీగా ఉందంటేనే అర్థం దేవుడున్నాడని.



కాబట్టి భగవంతుడి ఫొటోలను పెట్టాల్సిన అవసరం లేదు.ఈశాన్యం మూల దీపారాధానలు చేయకూడదని కొందరు చెబుతుంటారు.నైరుతి మూల కాకుండా పడమర గోడకు పెట్టి, దేవుడి ముఖం తూర్పున ఉండేలా చూసుకోవాలంటారు.


హాల్లో పెట్టుకుంటే దేవుడి ముఖం పడమర చూడాలంటారు.మన ఇంట్లో మరణించిన పెద్దల ఫొటోలను కూడా దేవుడి గదిలో పెట్టుకోవచ్చు.వాళ్లకు పూజలు కూడా చేసుకోవచ్చు.వాస్తు ప్రకారం దేవుడి గది ప్రత్యేకంగా ఉంటే ప్రార్థన సమయంలో మనస్సు ఏకాగ్రతతో ఉంటుంది.దేవుడి గది పడకగదికి ఆనుకుని ఉండకూడదు.ముఖ్యంగా దేవుడి పటాలు ఉన్న గోడకు వెనుక వైపు బాత్‌రూమ్ లేదా టాయిలెట్ అస్సలు ఉండకూడదు.పొరపాటున కూడా మెట్ల కింద దేవుడి గదిని నిర్మించకూడదు. ఇది వాస్తు రీత్యా తీవ్ర దోషం.చాలామంది భక్తితో లేదా ప్రేమతో మరణించిన తమ పెద్దల ఫొటోలను దేవుడి గదిలో పెడుతుంటారు.కొంతమంది వాస్తు నిపుణులు పెట్టొచ్చంటారు.మరికొంతమంది నిపుణులు పెట్టొద్దంటారు.

మీకు సమీపంలోని నిపుణుల అభిప్రాయాన్ని ఈ విషయంలో తీసుకోండి.శాస్త్రం ప్రకారం దేవుళ్లు 'అమరులు', పితృదేవతలు వేరు.దేవుడి గదిలో దైవ శక్తులు ఉంటాయి.పితృదేవతల ఫోటోలు అక్కడ ఉంచడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరిగే అవకాశం ఉంటుంది.మరణించిన వారి ఫొటోలను ఇంటికి దక్షిణం లేదా నైరుతి దిశలో ఉన్న గోడలకు తగిలించాలి.

ఫోటోలు ఉత్తరం వైపు చూస్తున్నట్లు ఉండాలి.దేవుడి పటాల మధ్యలో లేదా దేవుడి కంటే ఎత్తులో పితృదేవతల ఫొటోలు పెట్టకూడదు.కాళికా మాత లేదా ఇతర ఉగ్ర రూపంలో ఉన్న దేవతా మూర్తుల ఫోటోలను

పూజ గదిలో ఉంచకపోవడమే మంచిది.ప్రశాంతమైన ముఖవర్చస్సు ఉన్న పటాలను ఎంచుకోవాలి.

# జన్మ నక్షత్రం మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ఉన్నవారి ఏప్రిల్ నెల జాతక ఫలం




తెలుగు సంప్రదాయం, వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం జన్మ నక్షత్రానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక వ్యక్తి పుట్టినప్పుడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే, దాన్నే ఆ వ్యక్తి 'జన్మ నక్షత్రం' అని పిలుస్తారు. జాతక చక్రం మొత్తం ఈ జన్మ నక్షత్రం ఆధారంగానే నిర్మించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధిపతి. కాబట్టి, పుట్టినప్పుడు చంద్రుడు ఉన్న నక్షత్రం ఆ వ్యక్తి ఆలోచనా తీరును, ప్రవర్తనను, స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మనకు తెలుగులో 27 నక్షత్రాలున్నాయి.

ఇవి కాకుండా ఉత్తరాషాఢ, శ్రవణా నక్షత్రాల మధ్య సూక్ష్మమైన అభిజిత్ నక్షత్రం ఉంటుంది. శుభ ముహూర్తాల కోసం దీన్ని పరిగణనలోకి తీసుకుంటారు. నక్షత్రం మాత్రమే మొత్తం జాతకాన్ని నిర్ణయించదు. జాతక చక్రంలో ఉండే లగ్నం, ఇతర గ్రహాల స్థితి , అవి ఇచ్చే దృష్టి కూడా ఫలితాలను మారుస్తాయి. అందుకే నక్షత్రాన్ని జాతకానికి పునాదిగా తీసుకుంటారు. వ్యక్తిగత జాతకంలోని గ్రహ స్థితులు, దశలను బట్టి ఫలితాల్లో అప్పుడప్పుడు స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది.శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. పట్టుదలతో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు నెలాఖరులో చిన్నపాటి ఉద్యోగమైనా వస్తుంది. ఆదాయం బాగుంటుంది కానీ ఖర్చులు ఆకస్మికంగా పెరుగుతాయి. ముఖ్యంగా ఆరోగ్యపరమైన ఖర్చులు లేదా గృహ అవసరాల కోసం డబ్బులు ఎక్కువగా ఖర్చు చేయాల్సి రావచ్చు. కుటుంబ సభ్యుల మధ్య చిన్న అపార్థాలు తలెత్తుతాయి. అనవసర వాదనలకు దూరంగా ఉండటం మంచిది. నడుము నొప్పి లేదా కీళ్ల నొప్పులు ఇబ్బంది పెట్టొచ్చు. ఆహార విషయంలో కొన్ని నియమాలు పాటిస్తే మంచిది.పూర్వాషాఢ నక్షత్రం (ధనుస్సు రాశి 4 పాదాలు) సమాజంలో హోదా పెరుగుతుంది. గౌరవం లభిస్తుంది. వ్యాపారస్తులకు బాగుంది. కొత్త పెట్టుబడులకు ఇది అనువైన సమయం. ఒప్పందాలు కొత్తగా కుదురుతాయి. విదేశీ వ్యాపారాలు చేసేవారికి మంచి లాభాలున్నాయి. గతంలో వేరేవారి దగ్గర ఆగిపోయిన సొమ్ము ఈ నెలలో మీ చేతికి అందుతుంది. వాహనం లేదా స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంట్లో శుభకార్యాలకు సంబంధించి చర్చలు జరుగుతాయి. జీవిత భాగస్వామితో ఉన్న గొడవలు తగ్గిపోతాయి. మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. పిల్లల విషయంలో మీరు గర్వపడే వార్తలు వింటారు. అనారోగ్య సమస్యలన్నీ తగ్గిపోతాయి.ఉత్తరాషాఢ నక్షత్రం (ధనుస్సు రాశి 1వ పాదం)

ఈ నెలలో ఈ నక్షత్రం వారికి ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగస్థులకు పదోన్నతి లేదంటే బదిలీ ఉంటుంది. పై అధికారుల నుంచి మద్దతు అందుతుంది. కష్టానికి తగిన గుర్తింపు లభిస్తుంది. పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి ఇది మంచి సమయం. షేర్ మార్కెట్ లేదా ఊహించని మార్గాల ద్వారా కొంత ధన లాభం ఉంది. సమాజంలో ప్రతిష్ట పెరుగుతుంది. కీలక నిర్ణయాల్లో మీ సలహాలను ఇతరులు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో కలిసి లేదంటే ఒంటరిగానైనా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. కంటికి సంబంధించిన చిన్నపాటి సమస్యలు లేదా వేడి వల్ల కలిగే ఇబ్బందులు ఉంటాయి. మంచినీరు ఎక్కువగా తాగాలి. గురువారం షిరిడీ సాయిబాబాకు లేదంటే దక్షిణామూర్తికి శనగలు మాలగా వేసి పూజించండి. ప్రతిరోజు హనుమాన్ చాలీసా పఠించండి.

పేద విద్యార్థులకు పుస్తకాలు

దానం చేయండి. అదీ మీకు వీలుంటేనే.. చేయగలిగితేనే.

# అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్న అర్ష్‌దీప్ సింగ్..



పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా మంగళవారం గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ లాంగెస్ట్ ఓవర్ వేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. గుజరాత్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఒక ఓవర్‌లో 6 బంతులు వేయాల్సి ఉండగా.. ఏకంగా 11 బంతులు వేసి చెత్త రికార్డును నమోదు చేశాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 19 ఓవర్లు పూర్తయ్యే సరికి 6 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేసింది. క్రీజులో షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా ఉండగా.. 20వ ఓవర్‌ను అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అయితే మొదటి బాల్‌ని వైడ్‌గా వేశాడు. ఆ తరువాత వరుసగా రెండు బాల్స్ వేయగా.. పరుగులు ఏమీ రాలేదు. అయితే.. మూడో బాల్‌కి రాహుల్ తెవాటియా ఫోర్ కొట్టడంతో అర్ష్‌దీప్ సింగ్ గతి తప్పాడు. ఇక ఫోర్త్ బాల్‌ని నో బాల్‌గా వేసిన అర్ష్‌దీప్ సింగ్.. ఆ తరువాత వరుసగా రెండు బాల్స్ వైడ్‌గా వేశాడు. నాలుగో బాల్‌కి పరుగులు రాలేదు. ఐదో బాల్‌కి సింగిల్ రాగా ఆఖరి బాల్‌ని వైడ్‌గా వేశాడు. మళ్లీ ఆరో బాల్ వేయగా ఈ సారి పరుగులు ఏమీ రాలేదు. ఓవర్ త్రోను కలుపుకుని మొత్తంగా ఈ ఓవర్‌లో 12 పరుగులు వచ్చాయి. అయితే ఐపీఎల్ చరిత్రలో ఇలా లాంగెస్ట్ ఓవర్‌ను వేసింది అర్ష్‌దీప్ సింగ్ ఒక్కడే కాదు. మరో ఐదుగురు బౌలర్లు ఉన్నారు. 2023లో మహ్మద్ సిరాజ్ ముంబై పై, 2023తో తుషార్ దేశ్ పాండే లక్నోపై, 2025లో శార్దూల్ ఠాకూర్ కేకేఆర్ పై, 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సందీప్ శర్మ, 2025లో గుజరాత్ టైటాన్స్‌పై హార్దిక్ పాండ్యాలు కూడా ఒక ఓవర్‌లో 11 బాల్స్ వేశారు.

# నా ఫోకస్ అంతా ఆటపైనే...

## అర్జున్ తెందుల్కర్ కీలక వ్యాఖ్యలు



భారత దిగ్గజం సచిన్ తెందుల్కర్ వారసుడిగా క్రికెట్‌లో అడుగుపెట్టిన ఆయన కుమారుడు అర్జున్ తెందుల్కర్ కెరీర్‌లో అంచనాలను అందుకోలేకపోతున్నాడు. మూడేళ్ల కిందటే ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చినా అతడి నుంచి ఇప్పటిదాకా చెప్పుకోదగ్గ ప్రదర్శన రాలేదు. ఈ క్రమంలో గతేడాది అర్జున్‌ను ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసింది. దీంతో కొత్త సీజన్‌లో లఖ్‌నవూతో తన జర్నీ ప్రారంభించనున్నాడు. ఈ నేపథ్యంలో అర్జున్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. అందులో తన కెరీర్ లక్ష్యాల గురించి వెల్లడించాడు.ఇప్పుడు తన ఫోకస్ అంతా ఆటపైనే ఉందని, మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనేదే ప్రస్తుత లక్ష్యమని అర్జున్ అన్నాడు. అలాగే రాబోయే ఐదేళ్లలో తాను 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం లేదా ఐపీఎల్ స్టార్‌గా ఎదగడం, ఆటకే ప్రాధాన్యమిస్తూ సింపుల్‌గా సాధారణ వ్యక్తిగా ఉండడమా' అనే మూడింట్లో ఏది ఎంచుకుంటావనే ప్రశ్న అర్జున్‌కు ఎదురైంది. దీంతో అతడు భారత్‌కు ఆడాడాన్నే ఎంచుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ, అర్జున్ సమాధానం అందర్నీ ఆశ్చర్యపర్చింది. ఈ ప్రశ్నకు అర్జున్ సింపుల్‌గా జవాబిచ్చాడు. అతడు భారత్‌కు ఆడడమో, ఐపీఎల్‌లో స్టార్‌గా ఉండడాన్నే కోరుకోలేదు. ఇతరులను బాధపెట్టకుండా తనంతట తానుగా హ్యాపీగా ఉండాలని కోరుకుంటానని అన్నాడు. 'ఇతరులను బాధపెట్టకుండా, ఎవరికీ హాని కలిగించకుండా నా అంతట నేను సంతోషంగా ఉంటూ నిజాయితీగా జీవితాన్ని గడపాలనుకుంటున్నా' అని రిప్లై ఇచ్చాడు. దీంతో నెటిజన్లు అతడిని ప్రశంసిస్తున్నారు. ఇలా క్రమశిక్షణ ఉంటూ, కాస్త కష్టపడితే ఎప్పటికైనా టీమ్ఇండియాలోకి రావొచ్చంటూ కామెంట్ చేస్తున్నారు. అలాగే సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోనని అర్జున్ అన్నాడు. విమర్శలను పట్టించుకోకుండా ఆటపైనే ఫుల్ ఫోకస్ పెడుతూ, తనను తాను మెరుగుపర్చుకునేందుకే కష్టపడుతున్నట్లు చెప్పాడు. అలాగే ఎవరికో నిరూపించుకునేందుకు కాకుండా, ఆటను ఆస్వాధించడంపైనే తన దృష్టి ఉంటుందని అన్నాడు.అంతేకాకుండా 'ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్నప్పుడు ఇంకా ఎక్కువ అవకాశాలు వస్తే బాగుండేదని ఎప్పుడైనా అనిపించిందా' అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చాడు. 'ఎందుకు అనిపించదు! ఎవరైనా బెంచ్‌పై కూర్చునేందుకు ఇష్టపడరు కదా మేం నిరంతరం నెట్స్‌లో తీవ్రంగా కష్టపడుతాం. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటాం' అని అన్నాడు. అలాగే ఐపీఎల్‌లో ఇటీవల కాంట్రవర్సీ అవుతున్న ఇంపాక్ట్ రూల్‌పైనా అర్జున్ తన అభిప్రాయం షేర్ చేసుకున్నాడు. క్రికెట్ అనేది 11 మందికి చెందిన ఆటే అని, అది అంతమందితోనే ఆడాలని అన్నాడు. '11 మందిని ఎంపిక చేసుకొని వాళ్లతోనే గేమ్ ఆడాలి. ఎందుకంటే ఇంటర్నేషనల్ టీ20 లేదా ఏ లీగ్‌ల్లోను పరిశీలించినా అక్కడ ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన లేదు. అందుకే నేను వ్యక్తిగతంగా ఈ రూల్‌కు వ్యతిరేకం' అని అర్జున్ పేర్కొన్నాడు. కాగా, 2023లో అర్జున్ ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. అప్పట్నుంటి మూడు సీజన్లు ముంబయి జట్టుతోనే ఉన్నాడు. అయితే 2023, 2024 రెండు సీజన్లలో కలిపి అతడికి కేవలం 5 మ్యాచ్‌ల్లోనే ఆడే అవకాశం దక్కింది. ఈ ఐదు మ్యాచ్‌ల్లో అతడు 3 వికెట్లు తీసి, 13 పరుగులు చేశాడు. ఇక 2025లో ఒక్క మ్యాచ్‌లోనూ బరిలోకి దిగే అవకాశం రాలేదు. ఇక గతేడాది మినీ వేలానికి ముందు అతడిని లఖ్‌నవూ టీమ్ ట్రేడింగ్‌లో దక్కించుకుంది. దీంతో ఈ సీజన్‌లో అర్జున్ లఖ్‌నవూకు ఆడనున్నాడు.

# అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ ఆడటం చాలా కష్టం

- కేకేఆర్ పేసర్, జింబాబ్వే స్టార్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరాబాని



అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ ఆడటం చాలా కష్టమైనదని కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) పేసర్, జింబాబ్వే స్టార్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరాబాని అన్నాడు. గతంలో ఆర్‌సీబీ జట్టులో ఉన్నప్పుడు ఐపీఎల్ గేమ్స్ ఎలా సాగుతుందో స్వయంగా చూశానని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బ్లెస్సింగ్ ముజరాబాని తొలి మ్యాచ్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు.బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో అతన్ని కేకేఆర్ తీసుకుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే తరఫున 13 వికెట్లు పడగొట్టాడు. కానీ ముంబై ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 3 ఓవర్లు వేసిన ముజరాబాని 34 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీయలేదు.తాజాగా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడిన ముజరాబాని.. ఐపీఎల్ అత్యంత కఠినమైన టోర్నీ అని అభిప్రాయపడ్డాడు. ' ఈ సీజన్‌లో నేను మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తున్నా. ఈ టోర్నీ ఆడటం నాకు చాలా ఇష్టం. ఈ టోర్నీ ఆడే సామర్థ్యం నాకు ఉంది. గతంలో ఆర్‌సీబీ జట్టులో భాగంగా ఉన్న నేను ఈ టోర్నీని నిశితంగా గనమించాను. అంతర్జాతీయ క్రికెట్ కంటే ఐపీఎల్ కష్టతరమైనది. గతేడాది ఆర్‌సీబీలో ఉన్నప్పుడు ఆట ఎలా సాగుతుందో నేను స్వయంగా చూశాను. ఈ ఏడాది.. నేను ఆ పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకుంటున్నా. మా కోచ్ డ్వేన్ బ్రావో ఇప్పటికే నాకు చాలా విషయాలు చెప్పాడు. నేను ఆడటం ప్రారంభించినప్పటి నుంచి, నా బౌలింగ్ గురించి, నాకు ఉండవలసిన నైపుణ్యాల గురించి, ముఖ్యంగా టీ20ల్లో ఎలా ప్రాక్టీస్ చేయాలి, టీ20 క్రికెట్‌ను ఎలా చూడాలి అనే విషయాలపై చాలా సమాచారం ఇచ్చారు. ఈ సీజన్ ముగిసే సమయానికి, నేను ఒక భిన్నమైన బౌలర్‌గా మారుతానని నమ్ముతున్నాను. భారత ఆటగాళ్లు చాలా కష్టపడతారు. నేను కూడా కష్టపడే స్వభావం కలవాడినే. కానీ వీరు కష్టపడే విధానం, విజయం కోసం వారు చూపే ఆరాటం నాకు సవాలుగా అనిపిస్తోంది. వారు నన్ను మరింత ముందుకు నడిపిస్తున్నారు'అని ముజరబానీ పేర్కొన్నారు.

# గ్లెన్ మాక్స్‌వెల్‌కు నిరాశే



క్రికెట్ ఆస్ట్రేలియా 2026-27 సంవత్సరానికి సంబంధించి సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌తో పాటు మాట్ రెన్‌షా, ఫాస్ట్ బౌలర్ జై రిచర్డ్‌సన్, యువ బ్యాటర్ సామ్ కాన్స్టాస్, ఫాస్ట్ బౌలర్ లాన్స్ మోరిస్, ఆల్‌రౌండర్ మాథ్యూ షార్ట్‌లను కాంట్రాక్ట్ లిస్ట్ నుంచి తప్పింది. క్రికెట్ ఆస్ట్రేలియా మొత్తం 21 మంది ఆటగాళ్లకు ఈ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో అవకాశం ఇచ్చింది. యాషెస్ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన మైఖేల్ నెసర్ ఆస్ట్రేలియా కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చోటు సంపాదించుకున్నారు. నెసర్‌తో పాటు బ్రెండన్ డాగెట్, ఆఫ్ స్పిన్నర్ టాడ్ మర్ఫీలకు కూడా అవకాశం ఇచ్చారు. యాషెస్ సిరీస్‌లో ట్రావిస్ హెడ్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన జాక్ వెదరాల్డ్ కొన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతనికి సెంట్రల్ కాంట్రాక్ట్ లభించడంతో, ఓపెనర్‌గా అతనికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. వెదరాల్డ్ డొమెస్టిక్ క్రికెట్‌లో టాస్మానియా తరపున ఆడుతూ కూడా అద్భుతమైన ఫామ్‌తో పరుగులు సాధించాడు. జై రిచర్డ్‌సన్‌ను తప్పించడం ఆసక్తికరంగా మారింది. భుజానికి శస్త్రచికిత్స తర్వాత సుదీర్ఘ క్యాంప్ ముగించుకుని టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చి మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్‌తో ఆడాడు. రిచర్డ్‌సన్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా జట్టు సహచరుడు మోరిస్ కాంట్రాక్ట్ ముగిసింది. అతను గత ఆగస్టు నుండి వెన్నునొప్పి, సర్జరీ కారణంగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. గత ఏడాది మధ్యలో వెస్టిండీస్ పర్యటన తర్వాత టెస్ట్ జట్టు నుండి తప్పుకున్న కాన్స్టాస్ కాంట్రాక్టును పొడిగించలేదు. మాట్ రెన్‌షాకు కూడా ఆస్ట్రేలియా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కలేదు.షెడ్యూల్, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రధాన సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపారు. వచ్చే 12 నెలల్లో దక్షిణాఫ్రికా, భారత్, ఇంగ్లాండ్‌లతో సిరీస్‌లు ఆడాల్సి ఉందని, అలాగే స్వదేశీ సిరీస్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లే కాకుండా ఇతర ఆటగాళ్ల అవసరం కూడా తమకు ఉంటుందని, వారిని కూడా వినియోగించుకుంటామని బెయిలీ స్పష్టం చేశారు.క్రికెట్ ఆస్ట్రేలియా సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో ఉన్న ఆటగాళ్లు స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, పాట్ కమిన్స్, జేవియర్ బార్లెట్, బ్రెండన్ డాగెట్, నాథన్ ఎల్లిస్, కామరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్ష్, మాథ్యూ కుహ్నెమాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసర్,జాక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్, ఆడమ్ జంపా.

# కెప్టెన్ అయ్యర్‌కు భారీ జరిమానా!



2026 ఐపీఎల్ టోర్నమెంట్‌ను విజయంతో ఘనంగా ఆరంభించిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు గట్టి షాక్ తగిలింది. ముల్లాన్‌పుర్ వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అయ్యర్‌కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ భారీ జరిమానా విధించింది. కాగా, ఈ సీజన్ ప్రారంభమైన నాలుగో మ్యాచ్‌లోనే స్లో ఓవర్ రేట్ నమోదవ్వడం విశేషం."ముల్లాన్‌పుర్ న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు స్లో ఓవర్ రేట్ కొనసాగించింది. అయితే దీన్ని తొలి తప్పిదంగా భావిస్తూ, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2ను ఉల్లంఘించినందుకు పంజాబ్ కెప్టెన్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా పడింది" అని ఐపీఎల్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, టాస్ నెగ్గిన పంజాబ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే నిర్ణీత సమయంలోపు 20 ఓవర్లను పూర్తి చేయడంలో పంజాబ్ విఫలమైంది. దీంతో స్లో ఓవర్ రేట్ కారణంగా అయ్యర్‌కు ఫైన్ పడింది. ఈ సీజన్‌లో ఓ జట్టు స్లో ఓవర్ రేట్ నమోదు చేయడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కొత్త సీజన్‌లో జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా అయ్యర్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఇక ఇది తొలి తప్పిదం కావడంతో రూ.12 లక్షల ఫైన్ పడింది. ఒకవేళ ప్రస్తుత సీజన్‌లోనే ఇది మళ్లీ రిపీటైతే కెప్టెన్‌కు రూ.24 లక్షల జరిమానా విధిస్తారు. అలాగే జట్టులోని ప్లేయర్ల ఫీజులో కూడా కోత పెడతారు. ఇక మూడోసారి కూడా ఇది రిపీటైతే కెప్టెన్‌కు 50శాతం ఫైన్‌తోపాటు ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు.

# ఈ టోర్నీ కోసం మేమంతా ఉత్సాహంగా ఉన్నాం

## రిషభ్ పంత్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది తాజా వికెట్. రెడ్ సాయిల్ పిచ్ కావడంతో ఫాస్ట్ బౌలర్లకు ఏమైనా సహకరిస్తుందో లేదో చూడాలి. గణాంకాల ప్రకారం ఛేజింగ్ చేసే జట్లే ఇక్కడ గెలిచాయి. కానీ ఇది కొత్త టోర్నీ కాబట్టి ముందుగా బౌలింగ్ చేయడమే మంచిదని నేను భావిస్తున్నాను. గతేడాది మేం బాగానే ఆరంభించినప్పటికీ.. మధ్యలో పట్టు కోల్పోయాం. ఈసారి మళ్ళీ మంచి ఆరంభాన్ని కోరుకుంటున్నాం. మా విదేశీ ఆటగాళ్ల కాంబినేషన్‌లో ముగ్గురు బ్యాటర్లు మిల్లర్, నిస్సాంక, స్టబ్స్, ఒక బౌలర్‌గా లుంగి ఎన్గిడిని తీసుకున్నాం.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ ఓడినా తమకు ఎలాంటి ఫరక్ పడదని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. ఇక్కడి పిచ్ ఏ మాత్రం మారదని, టాస్ ప్రభావం ఏ మాత్రం ఉండదని చెప్పాడు. 'ఈ పిచ్ ఏ మాత్రం మారదు. టాస్ గెలిచినా .. ఓడినా ఒక్కటే. సరికొత్త శక్తి, కొత్త లోగో, రంగు, కొత్త ఆలోచనా విధానంతో ఈ సీజన్ బరిలోకి దిగుతున్నాం.ఈ టోర్నీ కోసం మేమంతా ఉత్సాహంగా ఉన్నాం. గతేడాది గాయాలు మమ్మల్ని ఇబ్బంది పెట్టాయి. కానీ ఇప్పుడు వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. బౌలర్లు అందరూ ఫిట్‌గా ఉన్నారు. ప్రతీ ఒక్కరూ మ్యాచ్‌పై ప్రభావం చూపడానికి సిద్ధంగా ఉన్నారు. మార్క్‌రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, అన్రిచ్ నోకియాలను ఓవర్‌సీస్ ప్లేయర్లుగా బరిలోకి దించుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. లక్నో సూపర్ జెయింట్స్:ఎయిడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్/కెప్టెన్), ఆయుష్ బదోని, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, మొహ్సిన్ ఖాన్, మహమ్మద్ షమీ, అన్రిచ్ నోర్జే, ప్రిన్స్ యాదవ్.ఢిల్లీ క్యాపిటల్స్:కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పాతుమ్ నిస్సాంక, నితీష్ రాణా, అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, విప్రాజ్ నిగమ్, లుంగి ఎన్గిడి, కుల్దీప్ యాదవ్, టి. నటరాజన్, ముఖేష్ కుమార్.

## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ



తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.

## విశ్రాంతి కోసం విదేశాలకు ప్రభాస్



టాలీవుడ్ డార్లింగ్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వరుస షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకున్నారు. ప్రభాస్ తన తదుపరి చిత్రాలపై మరింత జాగ్రత్తగా, పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న డార్లింగ్, కొద్ది రోజులు విశ్రాంతి అవ్వడానికి వెకేషన్‌కు రెడీ అయ్యారు. నిర్విరామంగా షూటింగ్స్‌లో పాల్గొంటున్న ఈ పాన్ ఇండియా స్టార్, వేసవి సెలవుల కోసం ఇటలీకి బయలుదేరారు. తాజాగా బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన ఇటలీకి పయనమయ్యారు. అక్కడ కొద్ది రోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. విరామం తర్వాత ఆయన నేరుగా సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే రేంజ్‌లో ఉన్న సినిమాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ అందులో ఒకటి. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న చిత్రం స్పిరిట్. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కల్కి సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రభాస్ వెకేషన్ నుంచి రాగానే కీలక షెడ్యూల్స్ ప్రారంభం కానున్నాయని టాక్. బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' ఫలితం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, రాబోయే సినిమాల లైనప్ చూస్తుంటే డార్లింగ్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

### మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్- కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పల్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పల్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

----------------

## తెలంగాణ నేపథ్య కథతో సుకుమార్ నిర్మాణంలో సినిమా



గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో తెలంగాణ నేపథ్య కథలను తరచుగా చూస్తున్నాం. తెలంగాణ మట్టికథలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాన కథావస్తువుగా తీసుకుని దర్శకులు భావోద్వేగ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. 'బలగం' ఈ కోవలోనే ఎలాంటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ చిత్రాన్ని తెలంగాణలోని ప్రతి పల్లెలో తెరలు కట్టుకుని చూస్తూ ఎమోషనల్ అయ్యారు. 'బలగం' తరువాత తెలంగాణ నేపథ్య కథలతో సినిమాలు తెరకెక్కించడానికి దర్శక, నిర్మాతలు ఆసక్తి చూపుతున్నారు. ఇక త్వరలో మరో తెలంగాణ నేపథ్య కథతో సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థపై చిత్రాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ నాగచైతన్య హీరోగా నటిస్తున్న వృషకర్మ, రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రాలకు నిర్మాణ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్, నిర్మాత బన్నీవాస్‌లు సంయుక్తంగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'బలగం' ఫేమ్ ప్రియదర్శి హీరోగా నటించనున్న ఈ చిత్రం తెలంగాణ నేపథ్య కథతో రూపొందనుందని సమాచారం. ఈ చిత్రం ద్వారా ఓ నూతన దర్శకుడు పరిచయం కాబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. దర్శకుడిగా స్టార్స్‌తో పాన్ ఇండియా చిత్రాలు తెరకెక్కిస్తున్న దర్శకుడు సుకుమార్, నిర్మాతగా కూడా ఇలాంటి కథలతో చిన్న సినిమాలు నిర్మించడం నిజంగా ప్రశంసనీయం.

## సక్సెస్ అయితేనే కృతిశెట్టికి కలిసొచ్చేది!



కృతి శెట్టి టాలీవుడ్ ..కోలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం, ట్యాలెంట్ ఉన్నా?టాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో కోలీవుడ్ లో కూడా అదృష్టాన్నిపరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. కాకపోతే? తెలుగు కంటే తమిళ్ లో మెరుగ్గా కనిపిస్తోంది. సినిమా ఫ్లాప్ అయినా మరో ఛన్‌గ్స అందుకోగల్గుతుంది. అక్కడైనా ఇలా ఎంత కాలం? దీంతో అమ్మడి కెరీర్ హిట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో కృతి శెట్టి ఆశలన్నీ తాజా చిత్రం -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- పైనే ఉన్నాయి. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకె క్కుతోన్న ఈ సినిమాపై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ మంచి అంచనాలు ఉన్నాయి

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి బజ్ ఏర్పడింది. లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడం సినిమాకు కీలకంగా మారింది. ప్రత్యేకించి కృతి శెట్టికి తమిళంలో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని ఎంతో ధీమాతో ఉంది. ఈ విషయంలో మేకర్స్ కూడా అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- సూపర్ హిట్ అయితే కృతి గ్రాఫ్ మళ్లీ ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. సినిమా గనుక ఆశించిన స్థాయిలో ఆడకపోతే? కృతి శెట్టి కెరీర్ మరిన్ని ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొత్త కథానాయికల నుంచి పోటీ పెరగడం, పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ నడుస్తుండటంతో, పాత ఫామ్‌ను అందుకోవడం అమ్మడికి సవాలుగా మారింది. తమిళంలో విజయం సాధిస్తేనే తెలుగు మేకర్స్ ఆమె వైపు మళ్లీ చూసే పరిస్థితి కనిపిస్తోంది.

## నాకు వయసుతో పాటే బైకులపై ఆసక్తి పెరుగుతూ వచ్చింది: రాజశేఖర్



సీనియర్ నటుడు డాక్టర్ రాజశేఖర్, తన భార్య జీవిత గురించి ఓ సరదా విషయాన్ని మీడియా ముందు పంచుకున్నారు. తనకు ఎంతో ఇష్టమైన బైక్‌ను, తనకు తెలియకుండానే జీవిత అమ్మేశారని ఆయన నవ్వుతూ చెప్పారు. శర్వానంద్ హీరోగా నటిస్తున్న 'బైకర్' సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఈ ఆసక్తికర సంఘటనను ఆయన వెల్లడించారు.

బైక్స్ అంటే తనకెంత ఇష్టమో వివరిస్తూ, చిన్నప్పటి నుంచి తనకు బైక్స్ అంటే చాలా ఇష్టమని, అమ్మమ్మగారింట్లో బుల్లెట్‌పై ఊరంతా తిరిగేవాడినని ఆయన గుర్తుచేసుకున్నారు. తనకు వయసుతో పాటు బైకులపై కూడా ఆసక్తి పెరుగుతూ వచ్చిందన్నారు. ఆ క్రమంలోనే శేషు సినిమా సమయంలో షూటింగ్ కోసం తాను స్వయంగా యమహా 650 బైక్‌ను కొనుగోలు చేశానని. ఆ తర్వాత కూడా దాన్నే కొన్నాళ్లు నడిపానని చెప్పారు. అయితే, నేను నడిపే విధానం చూసి జీవిత ఆందోళన చెందిందన్నారు. స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నానని భయపడి తనకు తెలియకుండా జీవిత బైక్ అమ్మేసిందని నవ్వుతూ చెప్పారు.కాగా, ఏప్రిల్ 3న విడుదల కానున్న 'బైకర్' చిత్రంలో రాజశేఖర్ 'బుల్లెట్ సునీల్' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ చిత్రంగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు, తాను 'మగాడు' అనే మరో చిత్రంలో నటిస్తున్నానని, అలాగే తన కుమార్తె శివానితో కలిసి ఓ సినిమాలో కనిపించనున్నట్లు రాజశేఖర్ తెలిపారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com